కథా నిలయం
శ్రీకాకుళం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

మార్చి 23, 2008



23/3/08

ఇంక్విలాబ్ జిందాబాద్!

హ్యాపీ బర్త్‌డే

(2008 మార్చి-23 నుంచి
2008 మార్చి-29 వరకు)

బి. చరణ్‌తేజ
మార్చి-29
సుగుణ-కృష్ణ
గద్వాల-మ॥నగర్

జె. స్నేహిత
1సం॥, మార్చి-2007
శ్రీదేవి-శంకర్
ఈపూరుపాలెం-ప్రకాశం

ఎం. తేజ
8సం॥, మార్చి-23
లలితాదేవి-ప్రసాద్
గుట్టలబజారు-ఖమ్మం

బి.శివాని
10సం॥, మార్చి-1998
తులసి-ధనుంజయ
బురహాన్‌పురం-ఖమ్మం

ఎ. సుష్మ
8సం॥, మార్చి-29
నిర్మల-శేఖర్
వేణుగోపాల్‌నగర్-ఖమ్మం



సిహెచ్. ధనుష్
1సం॥, మార్చి-29
మానుష-విష్ణువర్ధన్
న్యూలక్ష్మీపురం-ఖమ్మం

ఎస్. అక్షిత్
1సం॥, మార్చి-23
మాధవి-సాయి
మామిళ్లగూడెం-ఖమ్మం

సౌజన్య(బుర్రి)
10సం॥, మార్చి-28
ఇందిర-వెంకట్‌కుమార్
రేవతీ సెంటర్-ఖమ్మం

ఎ. వంశీకృష్ణ
5సం॥, మార్చి-24
సరిత-నాగేశ్వరరావు
బురహాన్‌పురం-ఖమ్మం



సిహెచ్. ధనుష్
1సం॥, మార్చి-29
మానుష-విష్ణువర్ధన్‌రావు
బాలాజీనగర్-ఖమ్మం

ఎం.డి. సైఫాన్
మార్చి-25
మైమున-చాంద్‌పాషా
మనాజిపేట్-మ॥నగర్

ఎస్.రియాజ్ అహ్మద్
1సం॥, మార్చి-29
రెహానాబేగం-ఖాదర్‌బాషా
పొదిలి-ప్రకాశం

ఎస్. మన్సూర్ అహ్మద్
5సం॥, మార్చి-23
రెహానాబేగం-ఖాదర్‌బాషా
పొదిలి-ప్రకాశం

పి. వెంకయ్యనాయుడు
1సం॥, మార్చి-26
లత-లక్ష్మీనారాయణ
కొప్పురావూరు-గుంటూరు

శివరామ్ ప్రసాద్
9సం॥, మార్చి-25
కల్పన-బాలకృష్ణ
నాగర్‌కర్నూల్-మ॥నగర్

ఎం. భరత్
10సం॥, మార్చి-1998
రమాదేవి-వెంకటేశ్వర్లు
ఎన్‌ఎస్‌పి క్యాంపు-ఖమ్మం

అశ్వినికుమార్
గీత-సంతోష్
విశాఖపట్నం

నబీబాషా
అయేషాబాను-మక్బూల్‌బాషా
అగాడి-కడప



జనంలో చైతన్యాన్ని పెంచాలి

మన అతిథి

పేరు	:	మోతుకూరు నరహరి
పుట్టిన తేది	:	11-4-1944
ఊరు	:	బుజిలాపురం, మోతుకూరు మండలం, నల్లగొండ జిల్లా
విద్య	:	ఎం.ఏ. (తెలుగు 1973), ఎంఫిల్ (తెలుగు 1977- శ్రీశ్రీ కవిత్వంలో సామాన్య మానవుడు)
వృత్తి	:	హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య (ఓరియంటల్) కళాశాల ప్రధాన ఆచార్యులుగా ఉద్యోగ విరమణ (2002)
అభిరుచి	:	సామాజిక స్పృహతో సాహిత్య, సామాజిక అంశాల అధ్యయనం, అధ్యాపనం. మతసామరస్యం అవసరాన్ని, సమసమాజ నిర్మాణ ఆవశ్యకతను ప్రసంగాల ద్వారా, గోష్ఠుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయడం. ఆకాశవాణి, దూరదర్శన్‌లో ప్రసంగాలు.
పని చేసిన ఉద్యమాలు:		1964-67 తెలంగాణా ఎన్.జి.ఓ. సంఘంలో కార్యకర్తగా , 1967-74 రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో కార్యకర్తగా, 1975 జనవరిలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)ను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రారంభించడం... 1998 వరకు రాష్ట్ర కార్యదర్శిగా, ఐక్యఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యుడిగా పని చేయడం... 1999- 2003 అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం (ఆక్టా) కార్యదర్శిగా... 'కాలేజీ వ్యూ' మాసపత్రిక సంపాదకుడిగా చేయడం, అఖిల భారత పాఠశాల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్యకు, అఖిలభారత విశ్వవిద్యాలయ, కళాశాలల, అధ్యాపక సంఘాల సమాఖ్యకు రాష్ట్ర ప్రతినిధిగా పని చేయడం...2004-2006 రాష్ట్ర పెన్షనర్ల సంక్షేమ సంఘం కన్వీనర్‌గా, రాష్ట్ర పెన్షనర్ల సంఘాల సమాఖ్య సెక్రటరీ జనరల్‌గా పని చేయడం.
అవార్డులు	:	రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపకుడి అవార్డు (2002)

అభ్యుదయ, ప్రజాతంత్ర భావాలున్న మన రాష్ట్రానికి మహత్తర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కూడా వుంది. అయితే పాలక వర్గాల సంకుచిత, స్వార్థపూరిత ధోరణుల వల్ల, అధికార దాహం వల్ల విజ్ఞానశాస్త్రం - శాస్త్రీయ దృక్పథం ప్రచారం పట్ల నిర్లక్ష్యం వల్ల ఇటీవల మూఢ విశ్వాసాలు పెచ్చు పెరుగుతున్నాయి. రోజుకో కొత్త రకం 'దీక్ష'తో గ్రామీణ ప్రాంతాల్లో రోజుల తరబడి పని మాని వేస్తున్నారు. దళితులపై ముఖ్యంగా స్త్రీలపై మంత్రగత్తెలనే నింద మోపి - దాడులు చేస్తున్నారు. అధికార పీఠాల కోసం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ప్రజా చైతన్యంతో వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ప్రజల నుంచి వారిని ఒంటరిపాటు చేయాలి. ప్రజలందరికీ అన్ని అవకాశాలూ కల్పించే సమాజాన్ని స్థాపించే ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలి. ప్రజల అమాయకత్వాన్ని నిందించడం పరిష్కారం కాదు. వారిలో నిక్షిప్తంగా ఉన్న శక్తులను బైటికి తీయాలి. 'సర్వేజనాః సుఖినో భవంతు' వంటి వాక్యాలను మంత్రాల్లాగా వల్లించడం కాకుండా అలాంటి సమాజ స్థాపనకు కృషి చేయాలి. ఏ సిద్ధాంతానికైనా ఆచరణే కొలబద్ద. భారతీయ సంస్కృతి, చరిత్రలోని అభ్యుదయ అంశాలకు వారసులుగా, మానవతా విలువల పరిరక్షణ కోసం కృషి చేసే వారుగా మన యువతీ, యువకులను చైతన్య మూర్తులుగా తీర్చిదిద్దాలి. మన రాష్ట్రంలో వామపక్ష అభ్యుదయ శక్తులు గత వైభవాన్ని తిరిగి సాధిస్తాయని, మరింత పురోగమించి విశాలాంధ్రలో ప్రజారాజ్యాన్ని స్థాపిస్తాయని, తెలుగు వెలుగులను దేశవ్యాప్తంగా ప్రసరింపచేస్తాయని గాఢంగా విశ్వసిస్తున్నాను.

ఈ సంచికలో.... ఇంకా...

టపా ... 2
మనసా... తెలుసా ... 3
ఆరోగ్యం ... 5
సీరియల్ ... 8
సినిమా ... 10
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14

విజ్ఞాన వీచిక ... 4
త్వరలో అంతరిక్షంలోకి అడుగుపెట్టనున్న వియత్నాం ఉపగ్రహం





చూద్దామా ... 6
ప్రేమ చిహ్నాలలో అగ్రగామి ఆగ్రా

లాహిరి లాహిరిలో ... 20
సలహాలు ... 22
రుచి ... 23
కొత్త పుస్తకాలు ... 24

కథ ... 18
కథలొద్దు..!





ఎన్నో విషయాలు తెలుసుకున్నాం

9.3.08 నాటి ఆదివారం సంచికలో ప్రపంచదేశాల వాణిజ్యంలో మంచి వ్యాపార వస్తువుగా ఉన్న 'అరటి పండు' గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. అరటి పండును తాము పండించకపోయినా వ్యాపారం చేయడంలో మాత్రం కీలక పాత్ర పోషిస్తున్న అమెరికా ధోరణి విడ్డూరంగా అనిపించింది. ఈ వ్యాసంలో అరటి పళ్ల రకాలూ, వాటి పోషక విలువలు కూడా ఇస్తే బాగుండేది. అలాగే చూద్దామా... శీర్షికలో "మనాలి" హిల్ రిసార్ట్‌ను గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. "సినిమా కబుర్లు" శీర్షికలో సర్కార్‌రాజ్ సినిమాను తెరకెక్కించిన రాంగోపాల్‌వర్మ ఇంటర్వ్యూ విశేషాలను తెలుసుకున్నాం. "సలహాలు" శీర్షికలో పలువురికి ఉపయోగపడే న్యాయ సలహాలను అందిస్తున్న నరసింహారావు గార్కి ధన్యవాదాలు.

గొల్లమందల సురేష్‌కుమార్,
సీతారాంపురం, ఖమ్మం.

అతిథి కోరిక సమంజసమే

వెలమల సిమ్మన్న తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించమనడం బాగుంది. పల్లెలో మధురమైన అరటి పండు తోటలకే అందం. మహారుచి అరటి చరిత్ర సవివరంగా ఉంది. పప్పుల పొడి, నిమ్మ షర్బత్ మంచి రుచి. మనాలి ప్రకృతి సౌందర్యం తరింప చేస్తుంది. మనము అనాలి మనాలి వెళ్ళాలని. కోతుల పెళ్ళి అల్లరిగా ఉంది.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

మరిన్ని తమాషాలు ఇవ్వండి

'కోతుల పెళ్లి' గురించి చదివి భలే నవ్వుకున్నాం. ఇలాంటి తమాషా విషయాలను ఎక్కువగా ఇస్తే బాగుంటుంది కదా. అలాగే మనాలి విశేషాలు చదివాక ఈ వేసవిలో అక్కడికి వెళ్లాలనిపించింది. కనీసం ఐదారు రోజులైనా అక్కడ గడిపితే బావుంటుందనిపించింది. వేసవి కాలం అంతా అలా చల్లచల్లటి ప్రదేశాల గురించి ఇస్తే చదవాలని వుంది. చివరిపేజీలో పిల్లలకోసం ఇస్తున్న కలంస్నేహం, బాలల కథ బావుంటున్నాయి. పిల్లలు సంతోషంగా చదువుకుంటున్నారు.

పి. వసంతలక్ష్మి,
పెదకాకాని.

పజిల్స్ ఇవ్వొచ్చుగా

ఆదివారం స్నేహలో వస్తున్న విషయాలు అన్నీ బావుంటున్నాయి. కానీ ఏదో వెలితిగా అనిపిస్తుంది. పజిల్స్ ఇవ్వొచ్చుకదా. మాటల పజిల్స్, లెక్కల పజిల్స్ ఇస్తే మాలాంటి రిటైర్ అయిన వారు వాటితో కాసేపు కుస్తీపట్టడానికి బావుంటుంది.

ఎం. శేషగిరిరావు,
విజయవాడ.

నిజంగా స్పెషల్

ఖమ్మం జిల్లాలోని దేవప్రియ గురించి చదివి ఆశ్చర్యపోయాం. చెప్పులు కుట్టుకునే వ్యక్తి ఇలా సంగీతంలో అసాధారణ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించడం ఎంతో ఆశ్చర్యంగా వుంది. అన్ని జిల్లాలో... సాధారణ జీవితం గడుపుతున్న అసాధారణ వ్యక్తుల గురించి ఇస్తే చదివి సంతోషిస్తాం. మూడవ రంగుల పేజీ బావుంది. కోతులకేం ఖర్మ! గాడిదలకు, కప్పలకూ పెళ్లిళ్లు చేస్తున్న దేశం మనది.

ఎస్. కనకరాజు,
విజయనగరం.

చదివి చేస్తున్నాం

స్నేహ లో వస్తున్న వంటకాలు చూస్తున్నాం. చేస్తున్నాం. కొత్తగా పెళ్లైన వారు చదువుకొని చేయడానికి బాగా పనికివస్తున్నాయి. ఈ వేసవిలో చల్లచల్లటి పదార్థాలు, రసాలు, జ్యూస్‌లు... గురించి ఇస్తే సంతోషంగా నేర్చుకుంటాం.

ఎం. విమల, రఘు, అనకాపల్లి.

అరటిపండు అద్భుతం

ఈ వారం కవర్ పండు పండు అరటిపండు చదివాం. చాలా అద్భుతంగా వుంది. కవర్ బాగా వచ్చింది. చూడగానే అసలు ప్రజాశక్తి ఆదివారం పుస్తకమేనా అనుకునేంత బాగా వచ్చింది. ప్రతివారం ఇలాగే తీసుకురావాలని కోరుకుంటున్న ...

ప్రియ పాఠకులు,
నెల్లూరు.



ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహితులు, సహోద్యోగులు, ఇరుగుపొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్వించండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచికరమైన వంటలు, అల్పాహారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుంటారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదలచుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి,
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

అప్పటిలా చదవాలంటే...



నేను ఇంటర్ ఫస్టియర్ బైపిసి చదువుతున్నాను. తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులు బాగానే చదువుతాను. మిగతా సబ్జెక్టులు చదవబుద్ధి కాదు. క్లాసులు ఎంత విన్నా సరిగా అర్థం కావు. ఫిజిక్స్, కెమిస్ట్రీ ఐతే అస్సలు అర్థం కావు. టెన్త్ క్లాసులో బాగా చదివాను. నేను తిరిగి మళ్ళీ అప్పటిలాగా చదవాలంటే ఏం చేయాలి? పరిష్కారం తెలియజేయగలరు?

సంధ్య, పత్తికొండ.

తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులు బాగా చదువుతానంటున్నారు. పదవ తరగతి బాగా చదివారు. మిగతా సబ్జెక్టులు అర్థం కాకపోవడం వలనే చదవలేకపోతున్నారు. అర్థం కాని సబ్జెక్టు ఎంత చదివినా వ్యర్థమే! కాబట్టి మీరు మిగతా సబ్జెక్టులను మీ స్నేహితులను లేదా సీనియర్స్‌ని అడిగి తెలుసుకోండి. మీ లెక్చరర్స్ ఖాళీగా ఉంటే మరొకసారి చెప్పమని రిక్వెస్ట్ చేయండి. ట్యూషన్ పెట్టించుకోండి. ఏరోజు పాఠాన్ని ఆ రోజే చదువుకోండి. ముఖ్యమైన అంశాలను రాసుకోండి. క్లాసులో చెప్పేటప్పుడు ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకొని, ఇంటికి వచ్చిన తరువాత సొంతంగా ప్రశ్నలకు జవాబులు రాయటం అలవాటు చేసుకోండి. నేర్చుకున్న పాఠాన్ని రివిజన్ చేస్తూ ఉండాలి. పాఠంలోని లైన్ టు లైన్ రివిజన్ చేయనవసరం లేదు. కీలక భావనలు, ముఖ్యాంశాలు, సారాంశాలు మాత్రమే రివిజన్ చేయండి. అప్పుడు మీరు పదవ తరగతిలో లాగానే చదవగలరు.

ఇతరులతో ఎలా మెలగాలో తెలియట్లా...

డిగ్రీ ఫెయిల్ అయ్యాను. ఏమీ సాధించలేకపోతున్నాను. ఇతరులతో ఎలా ప్రవర్తించాలో తెలియదు. భయం, అనవసరపు ఆలోచనలు వస్తున్నాయి. దానితో ఏకాగ్రత కుదరటం లేదు. నాకు పరిష్కారం చూపించగలరు?

భార్గవ్, నందిగామ.

అనవసరంగా ఆలోచించడం వల్ల మీ సామర్థ్యం తగ్గిపోతుంది. ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతారు. అనవసరంగా ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. ఎవరు మిమ్మల్ని విమర్శించినా పాజిటివ్‌గా తీసుకోండి. బద్ధకాన్ని వదిలిపెట్టండి. పాజిటివ్ ఆలోచనలే మీలో పట్టుదలను, ఏకాగ్రతను పెంచుతాయి. పట్టుదల లేనివాడు ఎప్పటికి గెలవడు, గెలిచేవాడు పట్టు విడవడు. కాబట్టి పట్టుదలతో, ఏకాగ్రతతో చదవడానికి కృషి చేయండి. ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోండి. మీ స్నేహితులు, లెక్చరర్ల సాయం తీసుకోండి. సొంతంగా నోట్సులు తయారు చేసుకోండి. అవసరమైతే ట్యూషన్లకు వెళ్లండి. ఖాళీగా ఉండకుండా మీ చదువుకు సంబంధించిన కోర్సులు నేర్చుకోండి. మీ ప్రయత్నమే మిమ్మల్ని గొప్ప వ్యక్తిగా మారుస్తుంది.

మనసు పరిపరి విధాలుగా పోతోంది!

నా వయస్సు 20 సంవత్సరాలు. నేను బి.ఎ. చివరి సంవత్సరం చదువుచున్నాను. ఫస్టియర్, సెకండియర్‌లోలా ఇప్పుడు చదవలేకపోతున్నాను. నా మనస్సు పరిపరి విధాలుగా ఆలోచిస్తున్నది. చదివినది మర్చిపోతున్నాను. ప్రశాంతంగా ఉండలేక పోతున్నాను. ఏది చేసినా నా మనస్సు నాకు సహకరించడం లేదు. మంచి పోలీస్ ఆఫీసర్‌ని అవ్వాలని కోరిక. దానిని సాధించగలనో లేదో అనే ఆందోళన. నా సమస్యకు పరిష్కారం చూపించగలరు.

స్వరాజ్, నంద్యాల.

'నేను చదవలేకపోతున్నాను. చదివినది మర్చిపోతున్నాను. నా మనస్సు సహకరించడం లేదు. సాధించగలనో లేదో' అనే నెగటివ్ స్వభావం గల స్టేట్‌మెంట్లను మీ మెదడుకు సరఫరా చేయకూడదు. 'నేను చక్కగా ఆలోచించగలను, ఫస్టియర్, సెకండ్ ఇయర్‌లాగా చదవగలుగుతాను. నా మనస్సు నాకు సహకరిస్తుంది' అనుకోండి. పైగా మీ జీవితంలో మంచి పోలీస్ ఆఫీసర్ అయిన దృశ్యాలను తరచుగా తలచుకోండి. మీ లక్ష్యాన్ని స్పష్టంగా చూడండి. మీలో లక్ష్యాన్ని చేరుకోవాలనే కోరిక బలీయంగా ఉన్నట్లయితే సెల్ఫ్ హిప్నాసిస్, మెడిటేషన్, ఆత్మవిశ్వాసం లాంటి అంశాల పట్ల అవగాహన ఏర్పరుచుకోండి. వాటిని రోజూ ప్రాక్టీసు చేయటం ద్వారా మీరు అనుకున్న విధంగా మారగలుగుతారు.

త్వరలో అంతరిక్షంలోకి అడుగుపెట్టనున్న వియత్నాం ఉపగ్రహం

ఎస్. వెంకట్రావు



భూమి చుట్టూ అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న దాదాపు 280 ఉపగ్రహాల్లో త్వరలో వియత్నాం ఉపగ్రహం కూడా చేరబోతోంది. ఏప్రిల్ 12వ తేదీన వియత్నాంకు చెందిన ఉపగ్రహాన్ని ఫ్రెంచ్‌గయానా నుండి 2.6 టన్నుల వియట్‌శాట్-1 ప్రయోగిస్తారు. దాంతో వియత్నాం అంతరిక్షంలో స్వంత ఉపగ్రహం ఉన్న దేశాల సరసన చేరుతుంది. అయితే దానర్థం వియత్నాం అంతరిక్ష యుగంలోకి ప్రవేశించినట్లు కాదు. ఎందుకంటే వచ్చే నెల ప్రయోగించబోతున్న ఉపగ్రహం వియత్నాందే అయినప్పటికీ అది తను స్వంతంగా తయారుచేసుకున్న ఉపగ్రహం కాదు.

టెలికమ్యూనికేషన్స్ అవసరాల కోసం, ముఖ్యంగా ఇంటర్నెట్ వినియోగంలో ప్రపంచంలోనే అతివేగంగా దూసుకుపోతున్న వియత్నాం అవసరాలు తీర్చడం కోసం అమెరికాకు చెందిన ఒక ఉపగ్రహ నిర్మాణ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ దీన్ని తయారుచేసింది. అమెరికాలో తయారైన ఈ ఉపగ్రహాన్ని ఫ్రెంచ్ గయానాలోని కౌరౌ అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగిస్తారు. యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఏరియానె-5 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి తీసుకుపోతుంది. అంతిమంగా ఉపగ్రహాన్ని 132 డిగ్రీల తూర్పున భూ స్థిరకక్ష్యలో ప్రవేశపెడతారు.

20 ట్రాన్స్‌పాండర్లు ఉన్న ఈ ఉపగ్రహం 10,000 వోయిస్, ఇంటర్నెట్, డేటా ఛానళ్ళనూ 120 టీవీ ఛానళ్లనూ నడపగలదు. దీనివల్ల వియత్నాంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా టెలికమ్యూనికేషన్స్, రేడియో, ఇంటర్‌నెట్, టీవీ ప్రసారాలు చేయవచ్చు. వియత్నాం ప్రభుత్వ తంతి, తపాలా శాఖ 20 కోట్ల డాలర్లతో (సుమారు 800 కోట్ల రూపాయలతో) నిర్మించిన ఈ ఉపగ్రహం టెలికమ్యూనికేషన్స్, ఇంటర్‌నెట్ సర్వీసులకోసం వియత్నాం ఇతర దేశాలపై ఆధారపడకుండా చేస్తుంది. ప్రస్తుతం ఆసియా దేశాలకు చెందిన 80 వరకు టెలికమ్యూనికేషన్ ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉండి ఆయా దేశాలకు సేవలందిస్తున్నాయి.

ఆగ్నేయాసియాలో ప్రస్తుతం థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్‌కు స్వంత ఉపగ్రహాలున్నాయి. ఇప్పుడు ఆ జాబితాలో వియత్నాం కూడా చేరనున్నదని వియత్నాం తంతి తపాలా శాఖ అధిపతి బుయి కోక్ వియెట్ చెప్పారు.

వియత్నాం ఆర్థిక రంగంలో ఇటీవలి కాలంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. చైనా తరువాత అంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వియత్నాం ఒకటి. ఏటా 8 శాతం స్థూల జాతీయోత్పత్తి సాధిస్తున్న వియత్నాంలో టెలికమ్యూనికేషన్స్ రంగం పెరుగుదల అంతకు నాలుగు రెట్లు ఎక్కువగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో టెలికమ్యూనికేషన్ రంగం ఏడాదికి 30 శాతం చొప్పున అభివృద్ధి సాధిస్తోందని లెక్కలు చెబుతున్నాయి. వియత్నాం జనాభా మన రాష్ట్ర జనాభాకంటే కొంచెం ఎక్కువ. ఆ దేశ జనాభా 8.5 కోట్లు కాగా అందులో 1.9 కోట్లమందికి ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఉన్నాయి. 2006తో పోలిస్తే 2007లో నెట్ కనెక్షన్లు పెట్టుకున్న కుటుంబాలు 30 శాతం పెరిగాయి. ఈ విషయంలో వియత్నాం భారత్‌కు అందనంత ఎత్తుకు ఎదిగిపోయింది. చైనా కన్నా కూడా అది ఇంటర్‌నెట్, ఫోన్ వినియోగంలో ముందుంది. ఉదాహరణకు భారత్‌లో 5.3 శాతం మంది, చైనాలో 15.9 శాతం మంది ఇంటర్‌నెట్ ఉపయోగిస్తుండగా వియత్నాంలో 21.5 శాతం మంది ఉపయోగిస్తున్నారు. భారత దేశం ఉపగ్రహాల తయారీలోనూ, ఉపగ్రహాల ప్రయోగంలోనూ అమెరికా, రష్యా, చైనా, యూరప్‌లతో పోటీ పడుతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఉంది. వియత్నాం ఇంకా తన స్వంత ఉపగ్రహాన్ని తయారుచేసుకునే స్థితిలో లేదు. చారిత్రకంగా టెక్నాలజీలో వెనుకబడడమే దీనికి కారణం. ఆర్థికాభివృద్ధి విషయంలో భారత్, వియత్నాంలు రెండూ ఒకే విధమైన అభివృద్ధి సాధిస్తున్నాయి. అయినప్పటికీ గత మూడేళ్లలో వియత్నాం ప్రజలు కమ్యూనికేషన్స్, ఫోన్స్, ఇంటర్‌నెట్ వంటి వాటి వినియోగంలో భారత్‌ను అధిగమించారు. ఏడేళ్ల క్రితం వియత్నాంలో 0.3 శాతం మంది మాత్రమే నెట్ వినియోగించేవారు. 2005 నాటికి వీరి శాతం 12 కు పెరిగింది. నేడు 21 శాతానికి చేరింది. కాని భారత్‌లో నెట్ వినియోగదారుల శాతం 5.3 దగ్గరే ఉంది.

కారణం...వియత్నాం ప్రజల దగ్గర కొనుగోలు శక్తి ఉండడం మన ప్రజల దగ్గర లేకపోవడమే. ప్రపంచంలో అత్యధిక శతకోటీశ్వరులు ఉన్న దేశాల్లో మనదీ ఒకటి. అలాగే ప్రపంచంలో అత్యధిక పేద ప్రజలున్న దేశమూ మనదే. పెట్టుబడిదారీ వ్యవస్థ స్వరూపం అది. ఆర్థికాభివృద్ధి కొద్ది మంది ధనికుల చేతుల్లోకి పోవడం ఈ వ్యవస్థ లక్షణం. అందువల్ల అభివృద్ధి ఉన్నా అత్యధికులు ఆ అభివృద్ధికి దూరంగానే ఉండిపోతారు. కాని వియత్నాంలో సోషలిస్టు వ్యవస్థ ఉంది. సోషలిజంలో అభివృద్ధి అంటే ప్రజలందరి అభివృద్ధి. ప్రజలందరికీ ప్రాథమిక సౌకర్యాలు అందించే అభివృద్ధి. వియత్నాం, భారత్‌లను పోలిస్తే ఒక్క ఇంటర్‌నెట్, కమ్యూనికేషన్స్ విషయంలోనే కాదు విద్య, వైద్యం, పౌష్టికాహారం తదితర అన్ని విషయాల్లోనూ సోషలిజానికీ, పెట్టుబడిదారీ వ్యవస్థకూ మధ్య తేడా ఏమిటో తెలుస్తుంది.

మొత్తం మీద వచ్చేనెల వియత్నాం ఉపగ్రహ ప్రయోగం విజయవంతమై ఆ దేశప్రజల టెలికమ్యూనికేషన్ అవసరాలు తీరుస్తుందని ఆశిద్దాం. ❊

ఆరోగ్యం



డా॥ విజేందర్ రెడ్డి తీగల
కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, మెడిసిటీ హాస్పటల్స్,
హైదరాబాద్. 9391048844

మహిళలు కాల్షియం బిళ్లలు

ఈ మధ్య టీవీల్లో, పత్రికల్లో, మ్యాగజైన్లలో 'కాల్షియం బిళ్లలకు' సంబంధించిన ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయి. ఇవి తీసుకోవడం మంచిదా కాదా? అనే సందేహం చాలా మందిలో ఉంది. అసలు ఇవి మంచివేనా? వీటి వల్ల దుష్ప్రభావాలు కలుగుతాయా? వీటికి ప్రత్యామ్నాయంగా ఏమున్నాయి? వంటి విషయాలు ఇవాళ చూద్దాం.



నెలసరి ఆగిపోయిన (మెనోపాజ్) తర్వాత మహిళల్లో అనేక మార్పులు సంభవిస్తాయి. అందులో ఎముకలు బలహీనపడడం ఒకటి. ఈ సమస్యతో అనేక మంది మహిళలు బాధపడుతుంటారు. ఎముకలు బలహీనమవ్వడంతో కిందపడినా, దెబ్బతగిలినా ఎముక ఫ్రాక్చర్ అవుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి మార్కెట్‌లో కాల్షియం సప్లిమెంట్స్ వచ్చాయి.

ఆరోగ్యంగా ఉన్న వారి ఎముకల్లో 100 ఆస్టోబ్లాస్ కణాలు తయారయితే, 100 ఆస్టోబ్లాస్ కణాలు చనిపోతుంటాయి. ఎముకల్లో జరిగే సాధారణ ప్రక్రియ ఇది. మెనోపాజ్ దశకు చేరుకున్న వారిలో కూడా 100 ఆస్టోబ్లాస్ కణాలు చనిపోతాయి. అయితే తిరిగి కేవలం 50 నుంచి 60 వరకే ఆస్టోబ్లాస్ కణాలు తయారవుతాయి. ఈ తేడానే ఆస్టియోపోరోసిస్ అంటారు. మనలో జీవక్రియలు సరిగ్గా జరిగేందుకు రోజుకు 1000 మిల్లీగ్రాముల కాల్షియం అవసరమవుతుంది. గర్భిణిగా ఉన్నప్పుడు, మెనోపాజ్ దశకు చేరుకున్న వారిలో కాల్షియం తగ్గి, ఎముకలు బలహీనమవుతాయి. రోజు వారి ఆహారంలో 1000 మిల్లీగ్రాముల కాల్షియం తీసుకుంటే ఎముకలు ఫ్రాక్చర్ అవడాన్ని 24 శాతం తగ్గించొచ్చు.

కాల్షియం తగ్గితే...

ఎముకల్లోకి కాల్షియం ఎప్పుడూ వచ్చిపోతూనే ఉంటుంది. అది నిరంతర ప్రక్రియ. శరీరం ఎముకల్లో నుండి కాల్షియం తీసుకోవడం ఎక్కువై తిరిగి ఎముకలకు అందడం తక్కువైతే మాత్రం ఇబ్బంది తప్పదు. ఆస్టియోపోరోసిస్ (ఎముకలు పెళుసుబారే జబ్బు) వచ్చేది అందుకే. అది వస్తే క్రమంగా ఎముకలు బలహీనమై విరగడం, వెన్నెముక సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకని కాల్షియం బాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం, వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి. ఫలితంగా కాల్షియాన్ని గరిష్ట స్థాయిలో శరీరం వినియోగించుకునేలా చేయొచ్చు.

ఏం తినాలి?

ప్రతి 200 మిల్లీ లీటర్ల పాలలో 302 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది. శరీరానికి కావాల్సిన కాల్షియాన్ని పాలు అందిస్తాయి. అంతే కాకుండా కాల్షియంతో కలిసి పని చేసే పోటాషియం, మెగ్నీషియం, విటమిన్-డి, ఇతర పోషక పదార్థాలకూ అది నెలవు. ఎముకలు పటిష్టం అయ్యేందుకు ఇవెంతో దోహదపడతాయి. స్కిమ్డ్ మిల్క్‌ను (మీగడ తీసిన పాలు) మంచి పాలు అనొచ్చు. ఇతర రకాల పాలతో పోలిస్తే ఐదు నుంచి పధ్నాలుగు మిల్లీగ్రాముల కాల్షియం అదనంగా ఉంటుంది. పాలు పడని వారు పెరుగు, మజ్జిగ తీసుకోవచ్చు.

పాల ఉత్పత్తులను తీసుకోవడం ఇష్టం లేకపోతే రోజువారి కాల్షియం అవసరాలను తీర్చుకునేందుకు డెయిరీయేతర ఉత్పాదనలను ఎంచుకోవచ్చు. కాల్షియం బాగా ఉండే వాటిల్లో రాగి ఒకటి. మెంతికూర, మునగాకు లాంటి ఆకుకూరలు, చేపలు, రొయ్యలు, ఎండ్రకాయల నుంచి అధిక కాల్షియం పొందవచ్చు. ఈ విధమైన డెయిరేతర ఆహారపదార్థాల ద్వారా కనీసం 300 గ్రాముల దాకా కాల్షియం పొందవచ్చు. ❋

కాల్షియం బిళ్లలు మంచివేనా...?

మెనోపాజ్ తర్వాత మహిళలకు కాల్షియం అవసరం ఎక్కువ. సాధారణంగా అయితే దీన్ని రోజువారీ ఆహారంలో తీసుకోవాలి. కానీ మన రోజువారీ ఆహారంలో సరైన మోతాదులో పోషకాలు ఉండడం లేదు. వ్యాయామం చేయడం కూడా తక్కువే. దీంతో కాల్షియం లోపం ఏర్పడుతోంది. బహుశా ఈ లోటును భర్తీ చేసేందుకు కాల్షియం సప్లిమెంట్లు అందుబాటులోకి వచ్చాయనుకోవాలి. అయితే వీటి ఖరీదు కాస్త ఎక్కువే. ఖర్చైనా పరవాలేదనుకునేవారు డాక్టర్ సలహా మేరకు వాడొచ్చు. ఇక విటమిన్-డి కావాలంటే ఉదయం పూట ఎండలో కొద్దిసేపు నిలబడాలి. బిజీ లైఫ్‌లో ఇంటి పనులతో సతమతమయ్యేవారికి ఎండలో నిలబడే అవకాశం ఎక్కడుంటుంది? అందుకనే చాలా మంది కాల్షియం సప్లిమెంట్లపై ఆధారపడుతున్నారు.

సైడ్ ఎఫెక్ట్స్....!

అవసరానికి తగ్గట్టు, దోసు మించకుండా కాల్షియం టాబ్లెట్లు తీసుకుంటే దుష్ప్రభావాలు తక్కువే ఉంటాయి. కొంత మందికి వీటిని తీసుకున్న తర్వాత మలబద్ధకం వస్తుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది. అందుకని మోతాదు మించకుండా తీసుకోవాలి. దీనికి తోడు నీళ్లు, కాల్షియం ఉండే పళ్ల రసాలు, ఎక్కువగా తీసుకోవాలి. ఇవే కాకుండా కాల్షియం సిట్రేట్ ఉండే బబుల్‌గమ్‌లనూ తీసుకోవచ్చు. ఎక్కువగా కాల్షియం సప్లిమెంట్లు తీసుకుంటే (రోజుకు 2000 మిల్లీగ్రాములు కన్నా ఎక్కువ) కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదముంది. శరీరంలోకి తీసుకునే కాల్షియం సరిగా పనిచేయాలంటే అందుకు తగ్గ రీతిలో ఎముకలు పటిష్టమయ్యేందుకు చేయాల్సిన వ్యాయామాలు తప్పని సరి. ఇందులో ఖర్చులేనిది నడక. రోజుకు 20 నిమిషాలు చాలు.

యాజీవ్

ప్రేమ చిహ్నాలలో అగ్రగామి

ఆగ్రా

పేమ విశ్వజనీనం. ఆ ప్రేమకు విశ్వవ్యాప్త చిహ్నం తాజ్‌మహల్. ఎన్నిసార్లు చూసినా తనివితీరని సొందర్యం ఆ పాల రాతి మహల్. షాజహాన్ తన ప్రేమను చూపించుకోవడానికే కట్టాడో, తన అధికారాన్ని చాటుకోవడానికే నిర్మించాడో గానీ ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్ని ఆకర్షించడంలో తాజ్ ఎప్పుడూ ముందుంది.

తాజ్‌మహల్ ఢిల్లీకి 203కిమీ దూరాన ఉన్న ఆగ్రా నగరంలో ఉంది. యమునా నది సమీపాన నిర్మించారు. మొఘల్ రాజైన బాబర్ మొదటి పానిపట్టు యుద్ధంలో ఇబ్రహీంని ఓడించాడు. అప్పటి నుండి దాదాపు శతాబ్దం పైగా ఆగ్రా మొఘలుల ఏలుబడిలో రాజధానిగా ఉంది. అప్పట్లోనే ఎన్నో ఉద్యానవనాలు, భవనాలు రూపుదిద్దుకున్నాయి.

షాజహాన్ రెండవ భార్య ముంతాజ్ 14వ బిడ్డను కని చనిపోయింది. ఆమె స్మారకార్థమై ఒక అద్భుత సమాధి నిర్మించాలని, అందుకు తగ్గ స్థలం కోసం అన్వేషించాడు. యమునా నది ఎడమ వైపున స్థలాన్ని ఎంచుకున్నాడు. తాజ్ నిర్మాణం పూర్తయ్యాక, దీని దగ్గర నుండే ప్రవహించేలా యమునను మళ్లించారనీ చెబుతారు.

షాజహాన్ 1632లో తాజ్ నిర్మాణం ప్రారంభించాడు. వేలాది ఏనుగుల్ని పాలరాయి తరలించడానికీ, దాదాపు 2000 మంది పనివారిని తాజ్ నిర్మించేందుకు వినియోగించారు. ఈ నిర్మాణం 1648లో పూర్తయింది. ఇరవై రెండేళ్లపాటు నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ అద్భుతానికి ప్రధాన శిల్పి ఉస్తాద్ ఈసా. ఇందుకోసం దేశవిదేశాల నుండి శిల్పనిపుణులను రప్పించారు. తాజ్ 186×186 అడుగుల ప్లాట్‌ఫాం పై నిర్మించబడింది. దీని నాలుగు మూలలా ఉన్న మినార్‌లు ఒక్కోటి 1625 అడుగుల ఎత్తుంటాయి. అసలు తాజ్ ఆకర్షణకు కారణం దాని ఉల్లిపాయ ఆకారపు గుమ్మటం. దాదాపు ముఖ్య భవనం అంత ఎత్తున్న గుమ్మటాన్ని ఎలా నిర్మించి ఉంటారా అని ఇప్పటి నిపుణులూ ఆశ్చర్యపోతూ ఉంటారు. ఒక పాలరాయిని వెన్నముద్దలా చేసుకొని చెక్కిన చెక్కడాలు, అమర్చిన తాపడాలూ, ఖురాన్ పంక్తులూ.... చూపరులను కట్టిపడేస్తాయి. తాజ్ ముందున్న అందమైన ఉద్యానవనం మరో ఆకర్షణ. సూర్యోదయ, అస్తమయాల వేళల్లో తాజ్‌ని చూడడం ఒక ఎత్తైతే, పున్నమి రాత్రులలో చూడడం మరో ఎత్తు. తాజ్‌కి దగ్గర్లోనే అనేక పురాతన నిర్మాణాలున్నాయి. ఒక మ్యూజియం కూడా ఉంది.

ఆగ్రా కోట

ఆగ్రాలో కోట ఉంది. ఇది ఢిల్లీలోని ఎర్రకోటని పోలి ఉంటుంది. ఎర్రకోటలాగే ఆగ్రాకోట కూడా ఎర్రరాయితో కట్టబడింది. మొఘల్ మహామహులైన బాబర్, హుమాయున్, అక్బర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబు వంటి వారు ఇక్కడి నుండే పరిపాలించారు. ఆగ్రా కోట పూర్వం ఇటుకలతో నిర్మించబడి ఉంది. సికిందర్‌లోడి ఢిల్లీ నుండి ఆగ్రాకి మకాం మార్చి ఇందులో ఉండేవాడు. అతను 1517లో మరణించాక అతని కుమారుడు ఇబ్రహీంలోడీ రాజ్యమేలాడు. అతనూ పానిపట్ యుద్ధంలో 1526లో మరణించాడు. కోటను స్వాధీనం చేసుకున్న మొఘల్ చక్రవర్తులకు అపూర్వ ధనసంపద లభించింది. కోహినూర్ వజ్రం ఇక్కడిదే అంటారు. దీనిని ఎర్రరాతితో 1565లో అక్బర్ నిర్మించాడు. షాజహాన్‌ని ఔరంగజేబు బంధించిందీ ఈ కోటలోనే.

ప్రముఖుల సమాధులు

ఈ కోటకు దాదాపు 13 కిమీ దూరంలో 'సికింద్రా' ఉంది. అది అక్బరు సమాధి. తాజ్‌మహల్ లాగే కనిపిస్తూ, చిన్నగా ఉండే సమాధి బేబీ తాజ్. ఇది జహంగీర్ మంత్రి, నూర్జహాన్ తండ్రి అయిన గియాసుద్దిన్ బేగ్ సమాధి. దీనిని ఇత్మద్ ఉద్దౌలా సమాధి అంటారు.

ఆగ్రాలో మరో ఆకర్షణ జమా మసీదు. మామూలుగా మసీదులంటే ఎత్తైన మినార్లు ఊహించుకుంటాం. కానీ షాజహాన్ కుమార్తె జహనారా బేగం గుర్తుగా, 1648లో నిర్మించిన ఈ మసీదుకి మినార్లుండవు!

ఇంకా అక్బర్‌కి క్రైస్తవ భార్య అయినా మరియమ్ సామధి (దీనిని జహంగీరు తన తల్లి స్మృతర్థ్యం నిర్మించాడు). చీనికా రోజా అనే సమాధి (ఇది షాజహాన్ ప్రధాన మంత్రి అల్లామా అఫ్జల్ ఖత్ ముల్లా షుక్రుల్లా



ఆగ్రా కోట ముఖ ద్వారం



తాజ్ ముఖద్వారం



ఆగ్రా కోట లోపలి భాగం

కొరకు నిర్మించినది, దీని గుమ్మటం నీలి పలకలతో అద్భుతంగా ఉంటుంది) వంటివీ చూడదగ్గవే.

ఉద్యానవనాలు

ఇవి కాక ఆగ్రాలో అందమైన ఉద్యానవనాలున్నాయి. ఆగ్రాకి ఉత్తరాన, 10 కిమీ దూరంలో స్వామిబాగ్ ఇంకా నిర్మాణంలో ఉంది. మొట్ట మొదటి మొఘల్ తోట రామ్ బాగ్-మెహ్‌తాబ్ బాగ్ వంటివి అందంగా ఉంటాయి.

ఆగ్రాలో షాపింగ్!

ఆగ్రా తోలువస్తువులకు ప్రసిద్ధి. కాకపోతే మనుషుల్ని చూసి ధరలు మార్చడం ఇక్కడి వాళ్లకు అలవాటు. బేరం ఆడడం చాలా అవసరం. బేరం కుదరకపోతే వస్తువును వదిలి వచ్చేయడానికి వెనుకాడకూడదు. అటువంటి వస్తువులు మరో షాపులో తక్కువకే దొరకవచ్చు!

భారతదేశంలో అపూర్వ నిర్మాణ శైలిని ప్రవేశపెట్టి అత్యద్భుత కట్టడాన్ని మనకి మిగిల్చిన మొఘల్ పాలకులు ఒకరకంగా అభినందనీయులే. ఆ స్థాయి కళాకృతులు మళ్లీ ఎవరైనా సృష్టించగలరా అనేంత అబ్బురంగా ఉంటాయి అవి. చరిత్ర కోసమూ, కళా'ధరు'ల సృష్టికి నిదర్శనాలని చూడడం కోసమూ ప్రతి ఒక్కరూ తప్పక చూడవలసిన ప్రదేశం ఆగ్రా. చూసిన తరువాత కొన్ని సంవత్సరాల పాటు ఆ అనుభూతులను పదిలంగా కాపాడుకోవడం మీకు తెలీకుండానే జరిగే ప్రక్రియ!

❋





సీరియల్

మూలం : **బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)**

తెలుగు సేత: **ముక్తవరం పార్థసారథి**

జరిగినకథ

వసంతకాలం నాటికి, బ్లాక్ హిల్స్‌లో బంగారు నిల్వలున్నాయన్న వదంతులు దేశమంతా వ్యాపించాయి. వందలాది మంది మైనర్లు, మిస్సోరీ నది దాటి, థీవ్స్ రోడ్డు మీదగా అక్కడికి చేరుకున్నారు. ఈ మైనర్లను (వీళ్లను 'ప్రాస్పెక్టర్' లంటారు) అడ్డుకొమ్మని ప్రభుత్వం సైనికులను పంపింది. అయినా, ప్రాస్పెక్టర్ల దండు ఆగలేదు. చట్టపరంగా వాళ్లపైన ఏ చర్యా తీసుకోలేదు. జనరల్ "బ్లాక్‌హిల్స్‌లో కనీసం వెయ్యిమంది ప్రాస్పెక్టర్లు బంగారం కోసం గాలిస్తున్నారు. ఇదిగాక రోజూ అనేక మంది కొత్తవాళ్ళు వచ్చి చేరుతున్నారు. "బంగారం దొరుకుతుందంటే చట్టానికి భయపడతారా?" అని నివేదిక పంపాడు జనరల్ క్రూక్.

రెడ్‌క్లౌడ్

అమెరికన్ డేగ

(45వ భాగం)

రాజకీయ ప్రముఖులు, మిషనరీలు, వ్యాపారస్తులు, మిలిటరీ ఉద్యోగులు ఈ కమిషన్‌లో సభ్యులు. తతతఅయోవాకు చెందిన సెనెటర్ విలియం.బి ఆలిసన్ ఛైర్మన్‌గా వ్యవహరించాడు. సాంటీలు తమ సంస్కృతి, మత విశ్వాసాలను వదులుకొని క్రిస్టియన్లుగా మారాలని వుద్యమించిన రెవరెండ్ సామ్యుయెల్. డి. హన్మన్ ప్రిన్సిపల్ మిషనరీ. జనరల్ ఆల్ఫ్రెడ్ టెర్రీ మిలిటరీ ప్రతినిధి. జాన్ కాలిగ్స్ ఒకప్పటి పోస్ట్ ట్రేడర్, వ్యాపారవర్గం తరపున ఇందులో చేరాడు.

ఇండియన్ల తరపున వాదించటానికి సిట్టింగ్‌బుల్, క్రేజీ హార్స్, ఇతర నాయకులకు ఆహ్వానాలు వెళ్ళాయి. సమావేశం ఏర్పాటైంది. ఇండియన్ - అమెరికన్ సంకర సంతతికి చెందిన లూయిూ రిచర్డ్ మధ్యవర్తిగా వ్యవహరిస్తూ, 'మీరు గ్రేట్ ఫాదర్‌కు అర్జీలు పంపించుకుంటే ఫలితముంటుంది" అని వివరించాడు. ఇండియన్ల భూమి తీసుకోవటానికి ఎవరికీ హక్కు లేదన్నాడు సిట్టింగ్ బుల్. పిడికిట్లో ఇంత మట్టి తీసుకుని "ఇదిగో, ఇంత కూడా వాళ్లకివ్వను" అంటూ మళ్లీ కసిగా రెట్టించాడు. క్రేజీహార్స్ కూడా భూమి గురించి ఎటువంటి లావాదేవీలకూ అవకాశం లేదన్నాడు. కౌన్సిల్ (సమావేశం) కెళ్లకూడదని నిశ్చయం జరిగింది.

ఓగ్లాలాలకు చెందిన లిటిల్ బిగ్‌మాన్ మాత్రం పరిశీలకుడిగా వస్తానన్నాడు.

ఎంతో కొంత డబ్బిచ్చి బ్లాక్‌హిల్స్ అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకోవాలని కమిషన్ సభ్యులు ప్రయత్నించారు. రెడ్‌క్లౌడ్, స్పాటెడ్ టెయిల్ ఏజెన్సీల మధ్య వైట్‌రివర్ ప్రాంతంలో సమావేశం ఏర్పాటైంది. కాని, తెల్లవాళ్ళు అక్కడికి చేరేసరికి, మైళ్ల కొద్దీ సియో గుడారాలు అక్కడ వెలిశాయి. వందలాది గుర్రాలు తిరుగాడుతున్నాయి. తూర్పున మిస్సోరీ నుండి, పశ్చిమాన బిగ్‌హార్న్ దాకా అన్ని సియో తెగలూ, షెయెనీలూ, అరాపాహోలూ అక్కడ విడిది చేశారు. ఇరవై వేలకు పైగా పోగైన ఇండియన్లను చూసి విస్తుపోయారు సమావేశ నిర్వాహకులు.

1868 నాటి ఒప్పందంలో షరతులన్నీ ఎవరికీ తెలియవు- ముఖ్యంగా ఇండియన్లకు. కాని అందులోని ఒక్క అంశం మాత్రం ఇంచుమించు అందరికీ తెలుసు. అంతమంది అక్కడ చేరటానికి అదే కారణం.

"మూడింట నాలుగు వంతుల వయోజనుల (ఇండియన్లు) అంగీకారంతో తప్ప, రిజర్వేషన్ అన్యాక్రాంతం కావటానికి వీల్లేదు... "ఇంత స్పష్టంగా వున్న తర్వాత తెల్లవాళ్ళు బ్లాక్ హిల్స్‌ను ఎలా కొనుక్కొంటారు? తెగనాయకులందర్నీ ప్రలోభపెట్టి లొంగదీసుకున్నా కొన్ని డజన్ల సంతకాలకు మించవు. కావలసింది - ఇరవై వేలలో మూడింట నాలుగు వంతులు. "పిడికెడు మట్టి కూడా మీకు దక్కదు" అంటున్నారు జూలు విదిలించిన యువ కిశోరాలు.

1875 సెప్టెంబర్ 20 నాడు ఒక పెద్ద టార్పాలిన్ గుడారం కింద సమావేశమైంది కమిషన్. సభ్యులకు ఎదురుగా వేలాది మంది ఇండియన్లు అసహనంగా కదులుతున్నారు. గుడారం చుట్టూ 120 మంది అశ్వికులు, గార్డులు తెల్లవాళ్లకు రక్షణ కల్పించారు. స్పాటెడ్ టెయిల్ కాస్త ఆలస్యంగా వచ్చాడుగాని రెడ్‌క్లౌడ్ రానని ప్రకటించాడు. మరి కొంత మంది తెగల నాయకులు సందేహిస్తూ గుడారంలోకి ప్రవేశించారు. అంతలో, దూరంగా గిట్టల చప్పుడు వినిపించింది. కనుచూపు మేరలో దుమ్ము కమ్ముకుపోయింది. ఇండియన్ల గుంపొకటి శరవేగంగా దూసుకొచ్చింది. అందరూ యుద్ధ సన్నద్ధమైవున్నారు. మొహాలకు రంగేసుకున్నారు. తలకు పక్షి ఈకలు పెట్టుకున్నారు. గాలిలో తుపాకులు కాలుస్తూ అశ్వికుల వెనక వరుసలో నిలబడ్డారు. కమిషనర్లకు ఎక్కుపెట్టిన ఆయుధాలు తళతళా మెరిశాయి. ఆ తర్వాత ఇండియన్ యోధులు గుంపులు గుంపులుగా వచ్చారు. అక్కడున్న వాళ్ళు గాక, మరికొన్ని వేలమంది సాయుధులు సమావేశ స్థలాన్ని చుట్టుముట్టి బలం ప్రదర్శించారు. కమిషన్ సభ్యుల మొహాల్లో కత్తి వేటుకు నెత్తుటి చుక్క మిగల్లేదు. తెల్లవాళ్లను చెదరగొట్టామని తెలుసుకొన్న తర్వాత, తెగల నాయకులు వచ్చి, వేదిక మీద కూర్చుని, "బ్లాక్‌హిల్స్" సంగతేం చేద్దాం?" అన్నట్టుగా నవ్వారు.

ఇది యుద్ధంతో నిర్ణయించగలిగే సమస్యకాదు. ఇండియన్లను రెచ్చగొడితే పరిస్థితి చేయిదాటుతుంది. బ్లాక్‌హిల్స్‌ను కొనే ప్రతిపాదన మాని, లీజింగ్ హక్కుల కోసం చర్చలు జరపాలనుకున్నారు. "ఇదంతా మీ ప్రాంతమే. ఖనిజాలను మాత్రం తీసుకుపోనివ్వండి. మీరు అంగీకరిస్తే ఒప్పందం రాసుకుందాం".

స్పాటెడ్ టెయిల్ కిది మరీ విడ్డూరంగా కనిపించింది. అంటే బ్లాక్‌హిల్స్‌ను వాళ్ళకు అద్దెకివ్వాలా? వాళ్లు కంచరగాడిదలనూ, గుర్రాలనూ అద్దెకిస్తారా?

"మా వర్తకులను నిరోధించటం సాధ్యం కాదు. వందల వేల, మంది వస్తున్నారు. ఎంత మందిని ఆపగలం?" అంటూ ప్రారంభించాడు

ఆలిసన్. "పశ్చిమ దిశగా, పౌడర్ రివర్ ప్రాంతంలో, బిగ్‌హార్న్ పర్వతాలతో కూడా మీరు యధేచ్ఛగా తిరుగుతున్నారు. మా వాళ్ళు అందులో కూడా వాటా కావాలని అడుగుతున్నారు" తెల్ల ఇండియన్లు, పౌడర్‌రివర్‌ను ఎంతగా ప్రేమిస్తారో అతడికి తెలియదు (అది వాళ్లకు ప్రాణపదం).

ఆలిసన్ మాటలను, దుబాసీ అనువాదం చేస్తున్నప్పుడు, రెడ్‌డాగ్ వచ్చి రెడ్ క్లౌడ్ నుండి సందేశం తెచ్చానన్నాడు. యుద్ధాన్ని నివారించాలని, లేదా వాయిదా వెయ్యాలని ఆ ఓగ్లాలా నాయకుడు చేసిన చివరి ప్రయత్నమది.

"మీ ప్రతిపాదనల గురించి చర్చించుకోవటానికి మాకు వారం రోజులు గడువివ్వండి" అన్నది ఆ వార్త సారాంశం. మూడు రోజులు నిరీక్షిస్తామన్నారు కమిషనర్లు. సెప్టెంబర్ 23 నాటికి ఇండియన్లు తమ నిర్ణయం ప్రకటించాలి.

వేట భూములను ధారాదత్తం చెయ్యటానికి ఇండియన్లెవరూ అంగీకరించలేదు. బ్లాక్‌హిల్స్ సంగతి వేరు. లీజు కదుతున్నారు. పెద్ద మొత్తంలో పరిహారం డిమాండ్ చేసి మైనింగ్ చేసుకొమ్మనాలి (బంగారం ఏం చేసుకుంటారో వాళ్లకు తెలియదు). మరికొందరు అందుకు నిరాకరించారు.

సెప్టెంబర్ 23 నాడు సమావేశం పునః ప్రారంభమైంది. ఈసారి అశ్విక దళం సంఖ్య పెరిగింది. "ఇంత మంది సైనికులెందుకు?" అంటూ నిరసన తెలియజేశారు రెడ్‌క్లౌడ్. అతడు ఉపన్యాసం ప్రారంభించకుండానే మూడు వందల మంది ఓగ్లాలాలు గాలిలో తుపాకులు కాలుస్తూ, బ్లాక్‌హిల్స్ గీతం గానం చేస్తూ ప్రవేశించారు.

బ్లాక్‌హిల్స్ నా మాతృభూమి.
ఇది నా ప్రాణం. దురాక్రమణదారులకు
తుపాకీ సమాధానం చెబుతుంది.

"బ్లాక్‌హిల్స్‌ను అమ్ముతాననిగానీ, లీజు కిస్తానని గానీ అన్నవాణ్ణి ఇప్పుడే ఇక్కడే కాల్చి చంపుతాను" అంటూ అరిచాడొక యోధుడు. అతడు లిటిల్ బిగ్‌మాన్. క్రేజీ హార్స్ దూత. చేతికున్న రెండు రివాల్వర్లూ రెండు చేతుల్లో పట్టుకొని "ఎవరు నోరెత్తుతారో చూస్తాను" అంటూ ఛాలెంజి చేశాడు. గుర్రం మీద అటూ ఇటూ పరిగెత్తి విన్యాసాలు చేస్తూ కమిషనర్లను భయపెట్టాడు.

ఇదేదో ప్రహసనంలా కనిపించింది. యంగ్-మాన్ అఫ్రైయిడ్-ఆఫ్-హిస్-హార్సెస్, మరికొంత మంది సియోలూ అతణ్ణి చుట్టుముట్టి దూరంగా తీసుకు పోయారు. మొత్తం మీద ఇండియన్లలో రగులుతున్న అసంతృప్తి అందరికీ తెలిసివచ్చింది. పరిస్థితి విషమించే ప్రమాదమూ లేకపోలేదు. ఆర్మీ అంబులెన్సులెక్కి తక్షణం ఫోర్ట్ రాబిన్సన్ చేరుకోవటమే అందరికీ క్షేమమన్నాడు జనరల్ టెర్రీ.

కొన్నాళ్ల తర్వాత, కోపాలు కాస్త తగ్గాయని నిర్ధారించుకొని, రెడ్‌క్లౌడ్ ఏజెన్సీలో కేవలం ఇరవై మంది నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు కమిషనర్లు. మూడు రోజుల మంతనాల తర్వాత, బ్లాక్‌హిల్స్‌ను తాము చవకగా అమ్మటానికి సిద్ధంగా లేమని ప్రకటించారు ఇండియన్లు. "మీ ప్రతిపాదనలేమిటో లిఖిత పూర్వకంగా తెలపండి. మేం మళ్ళీ చర్చించు కుంటాం" అన్నాడు స్పాటెడ్ టెయిల్.

లీజుకైతే, ఏడాదికి నాలుగు లక్షల డాలర్లూ, లేదా సియోలు అమ్మదలచుకొంటే పదిహేను సాలీనా వాయిదాల్లో అరవై లక్షలూ ఇస్తామన్నారు అమెరికన్లు ("ఇది భలే మంచి చవక బేరమే" బ్లాక్‌హిల్స్‌లో ఉన్న అనేక కొండల్లో, ఒక్కొక్క దాంట్లో అయిదు మిలియన్ల (యాభై లక్షల) డాలర్ల విలువగల బంగారం దొరికింది).

ఈ సమావేశానికి రెడ్‌క్లౌడ్ హాజరు కాలేదు. సియోల తరపున మాట్లాడిన స్పాటెడ్‌టెయిల్ ఈ ప్రతిపాదనలను తిరస్కరించాడు. "బ్లాక్‌హిల్స్ మావి. వీటి గురించి లావాదేవీలు జరగవు".

వాషింగ్టన్ తిరిగి వెళ్లిన కమిషనర్లు, ఎలాగైనా సియోలు బ్లాక్‌హిల్స్ మీది హక్కుల్ని వదులుకునేలా వత్తిడి తేవటానికి ప్రయత్నించారు. "అసలు వాళ్ల అంగీకారం కోసం నిరీక్షించటమెందుకు? మనమే ఏదో ధర నిర్ణయించి మైనింగ్ ప్రారంభించాలి" అంటూ కాంగ్రెస్‌కు సిఫారసు కూడా చేశాడు "మనదే ఫైనల్ డెసిషన్".

యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం తన సైనికుల బలాన్ని తప్పుగా అంచనా వేసుకుంది. ఇండియన్ల మీద బలవంతంగా రుద్దాలనుకున్న నిర్ణయం ప్రభుత్వం ప్రతిష్టను దిగజార్చింది. ఆ తరువాత జరిగిన వరుస అపజయాలే ఇందుకు నిదర్శనం (చివరిగా, మైదానాలలో ఇండియన్ తెగలూ అంతరించిపోయాయి).

1875, నవంబర్ 9: "ఇండియన్లను యుద్ధంలో ఓడించటం కష్టమే. చలికాలంలో ఆహారం కోసం అలమటిస్తున్నప్పుడు వాళ్ళను లొంగదీసుకోవాలి" అంటూ రిజర్వేషన్ వెలుపల సంచరిస్తున్న తెగల గురించి ఇండియన్ బ్యూరో స్పెషల్ ఇన్‌స్పెక్టర్ ఇ.టి వాట్కిన్స్ వ్యాఖ్యానించాడు.

1875, నవంబర్ 22: "బ్లాక్‌హిల్స్‌ను మనం తక్షణం ఆక్రమించుకోవాలి. కాకపోతే, ఇండియన్లు మన మీద పైచేయి సాధిస్తారు" అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు సెక్రటరీ ఆఫ్ వార్, డబ్ల్యు. డబ్ల్యు బెల్క్‌నాప్.

1875, డిసెంబర్3: నెల రోజుల్లో లొంగిపోకపోతే మిలిటరీ చర్య తప్పదని" సియో, షియెనీ నాయకులను హెచ్చరించాడు కమిషనర్ ఆఫ్ ఇండియన్ అఫైర్స్ ఎడ్వర్డ్ పి. స్మిత్.

1876, ఫిబ్రవరి 7: సియోలకు వ్యతిరేకంగా (సిట్టింగ్, క్రేజీ హార్స్‌లను కూడా వదలద్దు). సైనిక చర్యలు ప్రారంభించమని జనరల్ షెరిడాన్‌ను ఆదేశించింది వార్ డిపార్ట్‌మెంట్.

1876, ఫిబ్రవరి 8: పౌడర్, టంగ్ రోజ్‌బడ్, బిగ్‌హార్న్ నదులవైపు క్రేజీహార్స్ దళాలు అక్కడే సంచరిస్తుంటాయి). సైన్యాన్ని కదిలించమని జనరల్ క్రూక్, టెర్రీలకు ఆదేశాలు జారీ చేశాడు జనరల్ షెరిడాన్.

చిల్లరమల్లర తగవులకు కాలం చెల్లింది. కొద్ది మంది సైనికులకూ, స్థానికులకూ జరిగే యుద్ధాలు కావివి. అత్యంత శక్తిమంతమైన ప్రభుత్వ దళాలు సాయుధులైన వేలాది సైనికులు – శత్రువుతో చేసినట్టు వ్యూహాలు రచించి ఇండియన్లు కనిపిస్తే చాలు విచక్షణా రహితంగా తుడిచి పెట్టటానికి సన్నద్ధమయ్యారు. అంతకు ముందే, డిసెంబర్‌లో వార్తాహరులు, స్థానిక అధికారులకు సమాచారం అందించటానికి వెళ్ళినప్పుడు మైదానాలన్నీ మంచు దుప్పటి కప్పుకొని ప్రయాణం అనుకూలించలేదు. తీవ్రమైన చలీ, తుపానులూ, భరించి గూఢచారులు సమాచారం చేరవేసేనాటికి జనవరి 31 డెడ్‌లైన్ దాటి పోయింది. మరోవైపు, సైన్యం వస్తున్నదని తెలిసినా, ఇండియన్లు కనీసం స్త్రీలను, పిల్లలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించలేక పోయారు. ధైర్యం చేసి ప్రయాణమైన వాళ్ళు, చలిలో చిక్కుకుని, ఆకలితో మరణించారు. అమెరికన్ల అధీనంలో ఉన్న రిజర్వేషన్‌లో కూడా ఆహార నిల్వలు నిండుకున్నాయి. తిండి కూడా పెట్టని తెల్లవాళ్ళ దగ్గర బానిసలుగా పడివుండట మెందుకు? మార్చి నెలలో వేటాడి కడుపు నింపుకోవటం కోసం వందలాది ఇండియన్లు మైదానాల్లోకి ప్రవేశించారు.

జనవరిలో, పౌడర్‌నది ముఖద్వారం వద్ద, కొరియర్‌కు సిట్టింగ్ బుల్ తారసపడ్డాడు. సైన్యం వస్తున్నదని తెలుసుకుని ఈ హాంక్ పాపా నాయకుడు తాను చర్చలకు వస్తానని చెప్పాడు. అయితే చలి తగ్గి, 'మూన్ వెన్ ది గ్రీన్ గ్రాస్ ఈ ఆప్" దాకా వీలుపడదు.

థీవ్స్‌రోడ్, బ్లాక్‌హిల్స్‌వైపు మలుపు తిరిగేచోటు బేర్ బ్రుట్. క్రేజీహార్స్‌కు చెందిన ఓగ్లాలాలందరూ అక్కడ క్యాంపు చేశారు. చలిలో కాస్త ఇబ్బందిగా వుంది. కాని, వసంతకాలం వచ్చిందంటే పాహాసాపాకు వచ్చే తెల్లవాళ్లను అడ్డగించటానికి ఇది చాలా అనువైన చోటు. "మరో నెల రోజులాగండి" అంటూ కొరియర్ల ద్వారా ప్రభుత్వానికి సందేశం పంపాడు క్రేజీ హార్స్.

ఇంకా వుంది....

చిల్లరమల్లర తగవులకు కాలం చెల్లింది. కొద్ది మంది సైనికులకూ, స్థానికులకూ జరిగే యుద్ధాలు కావివి. అత్యంత శక్తిమంతమైన ప్రభుత్వ దళాలు సాయుధులైన వేలాది సైనికులు - శత్రువుతో చేసినట్టు వ్యూహాలు రచించి ఇండియన్లు కనిపిస్తే చాలు విచక్షణా రహితంగా తుడిచిపెట్టటానికి సన్నద్ధమయ్యారు. అంతకు ముందే, డిసెంబర్‌లో వార్తాహరులు, స్థానిక అధికారులకు సమాచారం అందించటానికి వెళ్ళినప్పుడు మైదానాలన్నీ మంచు దుప్పటి కప్పుకొని ప్రయాణం అనుకూలించలేదు. తీవ్రమైన చలీ, తుపానులూ, భరించి గూఢచారులు సమాచారం చేరవేసేనాటికి జనవరి 31 డెడ్‌లైన్ దాటిపోయింది. మరోవైపు, సైన్యం వస్తున్నదని తెలిసినా, ఇండియన్లు కనీసం స్త్రీలను, పిల్లలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించలేకపోయారు.

క్రేజీ హార్స్

చందు

దర్శకుడు రాధాకృష్ణ జాగర్లమూడి (క్రిష్) 'గమ్యం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఓ మంచి చిత్రాన్ని అందించారు. తొలి చిత్రంతోనే అటు ప్రేక్షకుల్ని, ఇటు పరిశ్రమనీ మెప్పించారు. కథలో అంతర్భాగంగా ఎంతో కొంత మెసేజ్ ఇవ్వాలనుకునే దర్శకుల్లో క్రిష్ కూడా ఒకరు. 'ప్రయోజనాత్మక చిత్రం తీయాలన్న తలంపు తిలక్ రచనల నుంచి వస్తే... నిర్మాత పెట్టిన డబ్బులు తిరిగి రాబట్టడానికి కమర్షియల్ అంశాలను మేళవించి జనరంజకంగా సినిమా తీస్తాను' అంటున్న క్రిష్‌తో కాసేపు మాటల ప్రయాణం...

ప్రతి మనిషిలోనూ 'గాలి శ్రీను' ఉంటాడు

మాది గుంటూరు. నాన్నగారు జాగర్లమూడి సాయిబాబు. 'గమ్యం' చిత్ర నిర్మాత. అమ్మ అంజలీదేవి. విజయవాడ సిద్ధార్థ కాలేజీలో 'బ్యాచులర్ ఇన్ ఫార్మసి' చేశాను. ఎమ్.ఎస్ చేయడానికి అమెరికా వెళ్ళాను. అమెరికా నుంచి ఇండియా వస్తానంటే అమ్మ ఒప్పుకోలేదు. హ్యాపీ లైఫ్ వదిలిపెట్టి సినిమాలెందుకనేది. సినిమా పిచ్చి ఇప్పటిది కాదు. చిన్నప్పటి నుంచీ ఉంది. చిన్నప్పుడు ఎన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్, కృష్ణ, అల్లు రామలింగయ్య... వాయిస్‌ను అనుకరించేవాణ్ణి.. ఆ వయసులోనే కథలు రాసేవాణ్ణి. స్కూల్ ఫంక్షన్స్‌లో నాలుగైదు క్యారెక్టర్స్‌తో ప్రోగ్రామ్స్ రూపొందించి డైరెక్ట్ చేసేవాణ్ణి. స్కూల్ ఫంక్షన్ రెండు గంటలుంటే గంటపాటు నేను స్టేజ్ పైనే ఉండేవాణ్ణి. డాన్స్, డైరెక్షన్, నటన... ఇలా ఏదో ఒకటి చేసేవాణ్ణి. థియేటర్‌లో తెరపై బొమ్మలు కదులుతుంటే ముందు, వెనుక, పక్కన ఎవరు కూర్చున్నారో పట్టించుకోం. సినిమాలో లీనమైపోతుంటాం. ఈ విషయం చాలా విచిత్రంగా అనిపించేది. రేడియో వింటూ పక్కవాణ్ణి చూడొచ్చు... టీవీ చూస్తూ పక్కాడితో మాట్లాడొచ్చు... పుస్తకం చదువుతున్నప్పుడూ గందర గోళాలుంటాయి. కానీ సినిమా అలా కాదు. అందులో లీనమైపోవడం తప్ప వేరే లోకం ఉండదు.

అమెరికాలో ఎమ్.ఎస్. చేసి ఇండియా తిరిగొచ్చిన వెంటనే ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ పెట్టాను. దీంతో బిజినెస్ పని మీద వచ్చానని పేరెంట్స్ అనుకున్నారు. బిజినెస్ సక్సెస్ అయింది. ఇంతలో 'గమ్యం' సహ నిర్మాత, స్నేహితుడు రాజీవ్ రెడ్డి బిజినెస్ చూసుకోవడంతో, నేను బయటికొచ్చి 'ఒకరికి ఒకరు' చిత్రానికి రసూల్ గారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాను. ఈ సినిమా పూర్తవ్వగానే బిజినెస్, ఇతర పనుల మీద మళ్ళీ అమెరికా వెళ్ళాను. మూడు నెలల్లో తిరిగొచ్చేసి, 'అఖండ భారత్' అనే హిందీ సినిమా స్క్రిప్ట్ పనిమీద ముంబాయి వెళ్ళాను. 1942-1948 మధ్య చోటు చేసుకున్న సంఘటనల మీద రీసెర్చ్ చేయడానికి మహారాష్ట్ర మొత్తం తిరిగాను. సాంగ్లీ, నాగ్‌పూర్, పూణె... వెళ్ళాను. ఆ సమయంలో నాతోపాటు డ్రైవర్ కూడా ఉండేవాడు. 'ఈ రోజు ఏ డాబా దగ్గర ఆగుతాడు?', సాయంత్రం బీర్ కొనిపెడతాడా? లేదా?' అన్న మైండ్ సెట్‌తో ఉండేవాడు. సొంత డబ్బుతో రీసెర్చ్ చేస్తూ ఉండేవాణ్ణి. నా గొడవ నాది. నేను వాటర్ బాటిల్స్ కొనుక్కొని తాగేవాణ్ణి. డ్రైవర్ ఎక్కడ పడితే అక్కడ నీళ్ళు తాగేసేవాడు. ఓ రోజు రెండు గంటలపాటు ఎక్కడా వాటర్ బాటిల్స్ కనబడలేదు. 'ఈరోజు కోసం బతకడం లేదంటారు... రేపటి కోసం బతుకుతానంటారు... ఇదేం బతుకండి' అని ఆ డ్రైవర్ అనే సరికి షాక్ తిన్నాను. ఇదో టిపికల్ క్యారెక్టర్ అనిపించింది. ఒక పేదవాడు, ధనవంతుడు కారులో ప్రయాణిస్తే... అన్న లైన్ అప్పుడే అనుకున్నాను. దీనికి ముందు 'ఈజీ రైడ్' అనే ఇంగ్లీష్ సినిమా చూశాను. అది కూడా ఈ కథకు స్ఫూర్తే. చిత్రానికి వర్కింగ్ టైటిల్‌గా 'సిద్ధార్థ' అని పెట్టుకున్నాను. కథ అనుసరించి చివరికది 'గమ్యం' అయింది.

కొన్ని కారణాల వల్ల 'అఖండ భారత్' చేయలేకపోయాం. ఇంతలో 'గమ్యం' కథ రాసుకున్నాను. ఫ్రెండ్స్‌కి వినిపిస్తే చాలా బాగుందన్నారు. దర్శకులు కె. రాఘవేంద్రరావు, గుణ్ణం గంగరాజుకు కథ చెప్పాను. 'బాగుంది... బాగుంది...' అన్నారు. చాలామంది హీరోలకు, నిర్మాతలకు కథ చెప్పాను గానీ, ఎవ్వరూ ముందుకు రాలేదు. సినిమా వ్యాపారమంటే కోట్లతో ముడిపడి ఉంటుంది. కొత్త దర్శకుడంటే ఏ నిర్మాతకైనా భయమే కదా! అలాగే హీరోలకు కెరీర్ ముఖ్యం. చివరికి మా నాన్నగారిని, బావ శ్రీనివాస్, మిత్రుడు రాజీవ్ రెడ్డిని అడిగాను.. ఓకె అన్నారు. అలాగే అంకుల్స్ శివకుమార్, రాధాకృష్ణమూర్తి ఆర్థిక సహాయం చేశారు. నంది నాటకోత్సవాల్లో గంధం నాగరాజుగారి ప్రతిభ చూసి ఆయన్ని అప్రోచ్ అయ్యాను. చాలా అద్భుతమైన డైలాగ్స్ రాశారు. ప్రతి మనిషిలోనూ గాలి శ్రీను (నరేష్ పాత్ర) ఉంటాడు. సందర్భాన్ని బట్టి బైటకొస్తాడు. ఉదాహరణకు నన్నే తీసుకుంటే... లుంగీ కట్టి బాల్య స్నేహితులతో అరుగుమీద కూర్చుంటే.... ఆ నాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయి. ఆటోమేటిక్‌గా నాలోని గాలి శ్రీను బైటికొస్తాడు. నరసరావుపేటలో లెక్చరర్‌గా పని చేస్తున్న నాగరాజుగారిలో కూడా గాలి శ్రీను ఉన్నాడు. అందుకే అద్భుతమైన గాలి డైలాగ్స్ వచ్చాయి. 'మనిషి' గురించి పాట రాయమని అడగడం ఆనందంగా ఉందంటూ సిరివెన్నెల సీతా రామశాస్త్రిగారు రెమ్యునరేషన్ తీసుకోకుండా పాటలు రాశారు. కథకు మంచి స్క్రిప్ట్ రాసుకుని, అందుకు అనుగుణంగా నటీనటులను ఎంపిక చేసుకుంటే డైరెక్షన్ సాఫీగా నడిచిపోతుందని నమ్ముతాను. ఎడిటర్‌గా సత్యజిత్ రే ఫిలిం ఇనిస్టిట్యూట్ విద్యార్థి శ్రవణ్ కటికనేని, ఆర్ట్ డైరెక్టర్ రాజీవ్

నాయిర్, మ్యూజిక్ డైరెక్టర్ ఇ.ఎస్. మూర్తి ఈ చిత్రం ద్వారా పరిచయమైనవారే. అలాగే నిర్మాతగా నాన్నగారు, దర్శకుడిగా నేను.

అంతర్భాగంగా మెసేజ్ ఇవ్వాలనుకుంటాను

'గమ్యం'లో ప్రతి పాత్రా పాజిటివ్‌నెస్‌కు చేరుతుంది. రొటీన్‌గా కాకుండా నా విజువల్ ప్రకారం కథ చెబుతూ మధ్యమధ్యలో చిన్నచిన్న కథలు చెప్పడానికి ప్రయత్నించాను. కథలో అంతర్భాగంగా ఏదో ఒక మెసేజ్ ఇవ్వాలని ఆలోచిస్తాను. ఏదో మామూలు కమర్షియల్ సినిమా తీస్తే ఎక్కువకాలం నిలబడదు. మెసేజ్‌ను స్వీట్‌గా చెబితే చిరకాలం ఉండిపోతుందని నమ్ముతాను. నాకు బాగా నచ్చిన సినిమా రాజ్‌కపూర్ 'జిస్ దేశ్ మే గంగా బెహతీ హై'. నా దృష్టిలో ఇదొక మాస్టర్ పీస్. చిత్రంలో అంతర్లీనంగా మెసేజ్ ఇస్తూ రొమాంటిక్‌గా తీర్చిదిద్దారు.. ఆ రకంగా తెరకెక్కించే పద్ధతి నాకిష్టం. దీన్నే అనుసరిస్తాను కూడా. అలాగే తిలక్ రచనల ప్రభావం నాపై


'గమ్యం'లో శర్వానంద్, నరేష్

చాలా ఉంది. ప్రయోజనాత్మక చిత్రం తీయాలన్న తలంపు తిలక్ రచనల నుంచి వస్తే... నిర్మాత పెట్టిన డబ్బులు తిరిగి రాబట్టడానికి కమర్షియల్ అంశాలను మేళవించి జనరంజకంగా తీస్తాను. చాలామంది నన్నొక క్లాస్ డైరెక్టర్ అంటున్నారుగానీ పక్కా మాస్ చిత్రంలా 'గమ్యం' తీశాను.

'గమ్యం' ద్వారా ప్రధానంగా రెండు విషయాలు చెప్పదలచాను. ఒకటి... ఎదుటి వ్యక్తికి నీవు ప్రేమ ఇవ్వనక్కర్లేదు. అదే వ్యక్తి నీకు ప్రేమనిస్తే తీసుకోగలవా? రెండు... నలుగురితో కలిసి బతకడం.

మరిన్ని విషయాలు వచ్చేవారం







ఏడుపు మొహాలు ఏవి?

పిడుగులూ! ఈ విదూషకులలో ఇద్దరు మాత్రం ఏడుపు మొహాలు పెట్టుకొన్నారు. ఇంతకీ వాళ్లెవరబ్బా...

రంగులు అద్దేస్తే పోల





ఎలాగబ్బా...

ఇదిగో పిల్లలూ! నాకు ఇష్టమైన ఆహారం ఈగలు అక్కడెక్కడో వున్నాయి. వాటిని చేరుకోవాలంటే... ఎలాగో తెలియడంలా. కాస్త దారి చూపించొచ్చు కదా. అప్పుడు నేను మీతో స్నేహం చేస్తా. మన డీల్ ఓకేనా!

మేక బొమ్మ గీసేద్దాం



కనిపెట్టండి చూద్దాం

ఇదిగో చిన్నారులూ... ఇక్కడ బాక్సులో బోలెడన్ని అక్షరాలు కుప్పలా పోసి వున్నాయికదా. వాటిలో ఏడు పదాలు దాక్కున్నాయి. మీరేం చేయాలంటే వాటిని చిటికెలో గుర్తించి సున్నా చుట్టాలి. రెడీ...1..2..3.

T	R	E	E	N	R	S	T	C	O	Z	N	Y
A	E	S	Q	J	F	X	C	H	I	P	H	K
C	A	J	O	N	S	Z	T	R	J	T	I	L
F	L	I	V	E	V	H	I	I	V	O	R	I
J	M	B	Y	U	S	W	O	S	I	H	L	V
Q	O	R	N	A	M	E	N	T	S	R	Z	A
S	U	B	V	O	H	I	J	M	B	Z	H	Q
M	U	I	C	M	O	L	N	A	S	T	K	R
W	I	K	A	P	Q	R	S	S	A	W	I	L
P	Q	J	N	B	V	L	R	T	A	O	L	G
Z	I	H	G	L	R	A	U	S	E	O	T	P
D	L	D	E	C	O	R	A	T	E	Y	T	Z
L	V	E	L	N	P	F	R	I	P	H	S	A

tree
angel
ornament
Christmas
live
real
decorate

టోపీవాలా ఎవరోచ్

జె. నాగరాజు,
8వ తరగతి,
శ్రీ రాఘవ
విద్యానికేతన్,
మరిపెడ
బంగ్లా,
వరంగల్.

ఎం. రవీందర్,
7వ తరగతి,
ప్రాథమికోన్నత
పాఠశాల,
గాంధీనగర్,
నల్గొండ.





బి. చంటి,
3వ తరగతి,
శ్రీవాణి స్కూల్,
షాద్‌నగర్,
తాళ్లగూడెం,
కొత్తూర్,
మహబూబ్‌నగర్.

కె. నాగరాజు,
8వ తరగతి,
గురుకుల
పాఠశాల,
ఇబ్రహీం పట్నం.





పీపీ

భగత్ సింగ్! ఆ పేరు స్మరిస్తేనే భారతీయులందరి హృదయాలు ఉత్తేజితమవుతాయి. ఆయన గురించి మాట్లాడుకుంటే తెలియకుండానే పిడికిళ్లు బిగుసుకుంటాయి. ఉరికొయ్యల వూయలలూగిన వీరుడు అన్న భావన భగత్ సింగ్ రూపంలో సాక్షాత్కరిస్తుంది. రూపు దాల్చిన విప్లవ స్ఫూర్తి, చైతన్యం నింపుకొన్న త్యాగమూర్తి భగత్ సింగ్. తన ప్రాణ సమానులైన మిత్రులు సుఖదేవ్, రాజ్‌గురులతో పాటు ఆయన ఉరికంబమెక్కిన రోజు మార్చి 23. అప్పుడు ఆయన వయస్సూ ఇరవై మూడే! అయినా ఆయన సాహసమూ సైద్ధాంతిక నిర్దేశనమూ నిత్య నూతనంగా విరాజిల్లుతూనే వున్నాయి. అంతకు ముందు నినాదం వందేమాతరం. భగత్ సింగ్ నింపిన విద్యుత్తేజం 'ఇంక్విలాబ్ జిందాబాద్'. విప్లవం వర్ధిల్లాలి.

ఇంక్విలాబ్ జిందాబాద్!

భగత్ సింగ్ పుట్టిందే స్వాతంత్ర్య యోధుల కుటుంబంలో. పంజాబ్‌లోని లయాల్‌పూర్ జిల్లా బంగాగ్రామంలో విద్యావతి, కిషన్ సింగ్ దంపతులకు 1907 సెప్టెంబరు 28న ఆయన పుట్టాడు (ప్రస్తుతం ఆ ప్రాంతం పాకిస్తాన్‌లో వుంది). భగత్ సింగ్ మామయ్య అజిత్ సింగ్ దేశ నాయకుడైన లాలా లజపతిరాయ్‌తో కలసి పోరాడిన యోధుడు. అందుకు గాను ఆయన బర్మాలోని మాండలేలో కారాగారశిక్ష అనుభవించాడు కూడా. భగత్ సింగ్ పుట్టినప్పుడు కూడా తండ్రి కిషన్‌సింగ్, మరో మామయ్య స్వరణ్ సింగ్‌లు ఖైదులో వున్నారు. ఇలాంటి వాతావరణంలో ఆయన సహజంగానే దేశభక్తి భావాలు పెంచుకున్నాడు. మరీ ముఖ్యంగా మావయ్య అజిత్ ప్రేరణ ఎక్కువ. భారత స్వాతంత్ర్య సాధనకోసం అమెరికాలో ఏర్పడిన గదర్ పార్టీ సభ్యులైన ఏడుగురు వీరులను 1915 నవంబరులో బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది. అప్పుడు పాఠశాలలో చదువుకుంటున్న భగత్ సింగ్‌ను ఆ ఘటన ఎంతగానో ప్రభావితం చేసింది. ఉరితీయబడిన వారిలో ఒకడైన కర్తార్ సింగ్ ఫోటో ఎప్పుడూ ఆయన జేబులో వుండేది. వారి శౌర్యం గురించి ఆయన ఎంతో ఉత్తేజకరమైన వ్యాసాలు రాశాడు. అలాగే 1919 ఏప్రిల్ 13న జరిగిన జలియన్‌వాలాబాగ్ మారణహోమం కూడా భగత్‌సింగ్‌ను కదిలించి వేసింది. ఆయన తన పన్నెండవ ఏట జలియన్ వాలాబాగ్ సందర్శించి అక్కడి మట్టిని తీసుకొచ్చి ఒక సీసాలో భద్ర పర్చుకున్నాడు. ఇవన్నీ ఆయనలో స్వాతంత్ర్యానురక్తిని, సామ్రాజ్యవాదంపై ఆగ్రహాన్ని రగిలించాయి.

1920లో గాంధీజీ పిలుపుపై సహాయ నిరాకరణోద్యమం ప్రారంభమైంది. అప్పుడే భగత్ సింగ్ లాలాజీ స్థాపించిన నేషనల్ కాలేజీలో చేరాడు. అక్కడ భగవతీ చరణ్ వోహ్రా, సుఖదేవ్, యశపాల్ వంటి వారు ఆయన సహాధ్యాయులుగా వుండేవారు. దేశభక్తి, రాజకీయ చైతన్యంతో పాటు ఆయనలో అధ్యయనశీలత చాలా ఎక్కువగా వుండేది. చరిత్రలో విప్లవాలు అన్న అంశం మరీ ఇష్టమైంది. పాటలు పాడేవాడు. నాటకాలు వేసేవాడు.

గృహానికి వీడ్కోలు

భగత్ సింగ్ దేశం గురించి ఆలోచనల్లో మునిగితేలుతుంటే పెద్దలు మరో విధంగా భావించారు. ఆయనకు పెళ్లి చేస్తే మంచిదని సంబంధాలు చూడటం మొదలెట్టారు. వద్దని చెబితే వినలేదు. దాంతో ఆయన బిఎ మధ్యలో ఆపేసి లాహోర్ వెళ్లిపోయాడు. 'ఇది పెళ్లికి సమయం కాదు. దేశం నన్ను పిలుస్తోంది....” అంటూ ఒక లేఖ రాసి పెట్టి మరీ వెళ్లాడు. తర్వాత కూడా వత్తిడి కొనసాగింది. 'మీ ఉత్తరం నాకు ఆశ్చర్యం కలిగించింది. అమ్మ దిగులు పడుతుందని మీరు రాశారు. కాని 33 కోట్లమందికి అమ్మ అయిన భారత మాత ఎన్ని అగచాట్లు పడుతోంది? ఆమె కోసం మనం అన్నీ త్యాగం చేయాలి' అని పేర్కొన్నాడు. చివరకు 'నా మాతృభూమికి సేవ చేయడం అనే అత్యున్నత లక్ష్యానికి నా జీవితం అంకితం చేశాను. కనక ఇంటిపట్ల నాకు ఏలాంటి ఆకర్షణ లేదు. ప్రాపంచిక సుఖాలు అనుభవించాలన్న కోరికా లేదు' అని రాసి పెట్టి వెళ్లిపోయాడు. లాహోర్ నుంచి కాన్పూర్ చేరాడు.

చిన్నారి భగత్

నిరాశపర్చిన గాంధీ

దాదాపు 1920లలోనే గాంధీజీ భారత స్వాతంత్ర్య పోరాట సేనాని అయ్యాడు. ఆయన పిలుపుపై సహాయ నిరాకరణోద్యమం గొప్పగా మొదలైంది. తిలక్‌తో సహా ఏ ఒక్కరి కన్నా గాంధీజీ ప్రజల ప్రియతమ నాయకుడుగా వున్నాడని రుజువైంది. అయితే గాంధీజీ కొన్ని పరిమితులు పాటించేవాడు. ముఖ్యంగా ఉద్యమాలకు పిలుపునిచ్చినా సమరశీలతను ప్రోత్సహించేవాడు కాదు. ప్రసిద్ధమైన చౌరీ చౌరా ఘటన తర్వాత ఆయన ప్రజలు హింసకు పాల్పడుతున్నారంటూ 1922లో సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపేశాడు. కార్మికులు, కర్షకులను కదిలించకూడదని అధికారికంగా వ్యాఖ్యానాలు, తీర్మానాలు వెలువడ్డాయి. ఆ సమయంలోనే దేశంలో ప్రజలు ఒక విధమైన అచేతనావస్థకు గురైనారు.. దాన్ని గమనించిన బ్రిటిష్ పాలకులు మత కలహాలు రెచ్చగొట్టడానికి పాల్పడ్డారు. అప్పటి వరకూ గాంధీని చూసి ఉత్తేజ పడిన యువతకే నిరుత్సాహం కలిగింది.

అప్పుడే భారత దేశంపై సోవియట్ అక్టోబర్ విప్లవ ప్రభావం మొదలైంది. ఇరవైలలో కమ్యూనిస్టు పార్టీకి కూడా అంకురార్పణ జరిగింది.

కాన్పూర్‌లో భగత్ సింగ్

ఇలాంటి చారిత్రిక సన్నివేశంలోనే భగత్ సింగ్ కాన్పూర్ చేరాడు. తండ్రిగారి స్నేహితుడు,సంపాదకుడు అయిన గణేష్ శంకర్ విద్యార్థి ఇంట్లో చంద్రశేఖర్ ఆజాద్, బటుకేశ్వర్ దత్, శివవర్మ తదితరులను కలిశాడు. రాజకీయ అధ్యయనం ఉధృతం చేశాడు. మార్క్స్ 'పెట్టుబడి' కూలంకషంగా చదివేశాడు. కరపత్రాలు రాసి పంచడం మొదలెట్టాడు. క్రమంగా ఆయన సోషలిస్టు భావాల వైపు ఆకర్షితుడైనాడు. మరోవైపున చౌరీ చౌరా ఘటన తర్వాత ఏడాదికి సచీంద్రనాథ్ సన్యాల్ హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపించాడు. దాని ప్రణాళికకు 'విప్లవకారుడు' అని నామకరణం చేశారు. సాయుధ పోరాటమే లక్ష్యమని, దోపిడీని అంతమొందించి అన్ని సంపదలు ప్రజల పరం చేయలని అందులో పిలుపునిచ్చింది. ఆయుధాలు, మందుగుండు సామగ్రి కోసం లూటీలు చేసేవారు. 1925 అగష్టులో లక్నోలోని కాకోరి వద్ద ప్రభుత్వ ధనం తీసుకెళ్తున్న రైలును దోచుకున్నారు. దానిపై విరుచుకుపడిన బ్రిటిష్ ప్రభుత్వం అందులో పాల్గొన్న రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫఖుల్లా ఖాన్, ఠాగూర్ రోషన్‌లకు ఉరిశిక్ష విధించింది.

సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ

1925లో భగత్ సింగ్ మకాం ఢిల్లీకి మార్చాడు. 'వీర అర్జున్' అనే పత్రికలోపనిచేశాడు. అప్పుడే కాన్పూర్ వెళ్లి కాకోరి వీరులను తప్పించేందుకు భగత్ సింగ్, శివవర్మతో కలసి బాధ్యత తీసుకుని ప్రయత్నం చేశారు గాని ఫలితం లేకపోయింది. 1927డిసెంబర్‌లో ఆ ముగ్గురిని ఉరితీశారు. ఆ ప్రయత్నాలు విఫలమయ్యాక మళ్లీ లాహోర్ వెళ్లి నవజవాన్ భారత సభ స్థాపించాడు. పెరుగుతున్న ఆయన మార్క్సిస్టు అవగాహన సంస్థ నియమ నిబంధనల్లో నిర్వహణలో ప్రతిబింబిస్తుంది. అది త్వరిత గతిని ఇతర నగరాలకు విస్తరించింది. 'ప్రజల చేత ప్రజలకోసం విప్లవం' అనే భావం ప్రకటించారు. మతం అనేది వ్యక్తిగతంగానే వుండాలని, మతపరమైన సంస్థలతో ఎలాంటి సంబంధాలు వుండరాదని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. కొంత కాలం తర్వాత చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో పునర్నిర్మాణమైన హెచ్‌ఆర్‌ఎతో కలసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అప్పటికే దేశంలో కొత్తగా ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ శాఖపై ప్రభుత్వ దమన కాండ మొదలైంది. పెషావర్ కుట్ర కేసు బనాయించబడింది. 1925 డిసెంబరులో కాన్పూర్‌లో సిపిఐ తొలి మహాసభ జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో కమ్యూనిస్టుల నాయకత్వాన పోరాటాలు పెరగసాగాయి. ఈ పరిణామాలన్నీ భగత్ సింగ్ తదితరులపై ప్రభావం చూపాయి. చివరకు వారంతా ఢిల్లీలోని ఫిరోజ్‌షా కోట్ల మైదానంలో సమావేశమై హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీగా ఏర్పడ్డారు. భగవతీచరణ్ వోహ్రా రాసిన దాని ప్రణాళిక విప్లవాన్ని అద్భుతంగా వర్ణించింది.'.. విప్లవం అనేది అనాలోచితం కాదు. అక్కడ ఇక్కడ కొన్ని బాంబులు వేయడం, హత్యాచర్యలు, గృహదహనాలు కానేకాదు. తూటాలు పేల్చడం కాదు. విప్లవం మనిషికి వ్యతిరేకం కాదు. ఇదొక కీలకమైన జీవశక్తి." అదే పత్రంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంగా స్వాతంత్ర్య పోరాటం మారవలసిన అవసరాన్ని గొప్పగా చెప్పారు.

సైమన్ గోబ్యాక్- లాలాజీపై క్రౌర్యం

ఇలాంటి నేపథ్యంలోనే భారత దేశంలో తదుపరి పాలనా చర్యలు విచారించేందుకు సైమన్ కమీషన్ 1928లో భారత దేశం వచ్చింది. అరకొర చర్యలతో సంతృప్తి చెందేందుకు సిద్ధంగా లేని భారతీయులు 'సైమన్ గో బ్యాక్' అంటూ ఎక్కడికక్కడ వెల్లువగా కదిలారు. అక్టోబర్30న సైమన్ కమీషన్ సభ్యులు లాహోర్ వచ్చారు. లాలాజీ నాయకత్వాన ప్రజలు నల్లజెండాలతో అడ్డుతగిలారు. పిచ్చెత్తిన అధికారుల ఆదేశాలపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేశారు. ఆ దెబ్బలకు గురైన వారిలో లాలాజీ కూడా వున్నాడు. అవి ఆయనను చాలా బాధపెట్టాయి. "నన్ను కొట్టిన ప్రతి లాఠీ దెబ్బ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల శవపేటికకు మేకు అవుతుంది' అని ఆయన ఆస్పత్రిలో ఆగ్రహంగా అన్నారు. తర్వాత ఆయన కాంగ్రెస్ సమావేశాలకు హాజరైనప్పుడు తనకు తగిలిన గాయాలను చూపిస్తే ఫార్వర్డ్ పత్రిక వాటి ఫోటోలను ప్రచురించింది. ఈ గాయాలతోనే ఆయన 1928



జలియన్‌వాలాబాగ్ ఉదంతం

నవంబరు 17న మరణించాడు. దానిపై తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమైనాయి. ఇలాంటి సమయంలోనే దేశబంధు కీశే చిత్తరంజన్ దాస్ సతీమణి బసంతీ దేవి "దేశంలో యువకులేమయ్యారు?" అంటూ ప్రశ్నించారు. దేశంలో యువజనులే బతికుంటే, వారికి దమ్ములే వుంటే లాలాజీని బలిగొన్న ఘాతుకానికి తప్పక ప్రతిక్రియ చేయాలని అమె పిలుపునిచ్చారు.

ఈ పిలుపు భగత్ సింగ్ బృందాన్ని కదిలించివేసింది. స్వతహాగానే ఆయన లాలాజీ శిష్యుడు. ఆయన స్థాపించిన కాలేజీలో చదువుకున్నవాడు. అయితే తర్వాతి కాలంలో లాలాజీ కొన్ని మితవాద ధోరణులు కనపర్చినప్పుడు భగత్ సింగ్ పరోక్షంగా విమర్శించాడు కూడా. అయినా సరే దేశమంతా గౌరవించే ఆ మహోన్నతుణ్ని బలిగొన్న కిరాతకాన్ని సహించి వూరుకోరాదని నిర్ణయించుకున్నాడు. ఆయనపై కిరాతక లాఠీచార్జికి గాను బ్రిటిష్ పోలీసు అధికారి శాండర్స్‌ను హతమార్చాలని రాజ్‌గురుతో కలసి బయలు దేరాడు. శాండర్స్ తన కార్యాలయం నుంచి బయటకు వచ్చే సమయానికి గోపాల్ అనే విప్లవకారుడు సైకిల్ రిపేరు చేస్తున్నట్టు వంగినిల్చున్నాడు. సరైన సమయం చూసి సైగ చేయగానే ఆయనపై కాల్పులు సాగించాలి. ఒకవేళ తప్పించుకుంటే కొద్ది దూరంలో చంద్రశేఖర్ ఆజాద్ సిద్ధంగా వుంటాడు. గురిలో నేర్పరి అయిన రాజ్‌గురు మొదటి దెబ్బకే శాండర్స్‌ను హతమార్చాడు. అయినా జాగ్రత్త కోసం భగత్ సింగ్ ఆయన శరీరంపై తూటాల వర్షం కురిపించాడు. శాండర్స్ వెంట వున్న ఇన్‌స్పెక్టర్ పెరన్ వారిని పట్టుకోవడానికి విఫలయత్నం చేసి తనూ తూటాలకు గురయ్యాడు. పోలీసులకు కాల్చిన తూటాలు తప్ప ఏ ఆధారం దొరకలేదు. కాని లాహోర్ గోడలనిండా పెద్ద పెద్ద అక్షరాలతో పోస్టర్లు వెలశాయి. 'శాండర్స్ చచ్చాడు'... లాలాజీ పగతీరింది'... ఈ హత్య బ్రిటిష్ వారికి ఎంతో ఆందోళన కలిగించింది. అదనపు బలగాలను రప్పించి ప్రతివారినీ వేటాడ్డం మొదలెట్టారు (నిజానికి భగత్ సింగ్ బృందం స్కాట్ అనే అధికారిని చంపాలనుకుని పొరబాటున శాండర్స్‌నే ఆయనగా భావించి దాడి చేసింది. నిజానికి ఈయన కూడా తక్కువవాడు కాదు).

వేషమూ మార్చెనూ.....

బ్రిటిష్ వారి వేటను తప్పించుకొని లాహోర్ నుంచి బయటపడడం

అంతులేని అధ్యయనం- అచంచల ఆశయబలం

చాలామంది భగత్ సింగ్ అనగానే, బాంబులు విసిరిన వీరుడిగానే పరిగణిస్తుంటారు. కాని ఆయన టెర్రరిస్టు కాడు. ఈ సంగతి ఆయనే స్వయంగా చాలా సార్లు స్పష్టం చేశారు.'నా జీవితం తొలి దశలో తప్ప నేనెప్పుడూ టెర్రరిస్టును కాను.' అని ప్రకటించారు. అశేష ప్రజల ప్రత్యక్ష పాత్ర భాగస్వామ్యం లేకుండా సమాజాన్ని మార్చడం అసాధ్యమని ఆయన సదా నొక్కి చెప్పేవాడు. త్యాగం సాహసం అంటే ఏదో వీరకృత్యంతో ప్రాణాలర్పించడం కాదనీ, చివరి వరకూ ప్రజల కోసం పోరాడడమేనని ఆయన నిర్వచనమిచ్చాడు.

23 వ ఏటనే మరణించిన భగత్‌సింగ్ శాస్త్రీయ అవగాహనలో మాత్రం పరిణితి సాధించాడంటే అగాధమైన ఆయన అధ్యయనమే కారణం. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూనే వుండేవాడు. వీలైన ప్రతిచోటా గ్రంథాలయం ఏర్పరచేవాడు. ఆయనతో మాట్లాడాలంటే భయం ఆ జేబులోంచి ఒకటి ఈ జేబులోంచి ఒకటి పుస్తకాలు తీస్తాడు అని యువకులు సరదాగా అంటుండేవారు. నిజంగానే ఆయన నాలుగు చాలా పెద్ద జేబులు ఏర్పాటు చేసుకోవడానికి ఇదే కారణం!

జైలును విశ్వవిద్యాలయంగా మార్చుకున్న భగత్‌సింగ్ ఉరికొయ్య కళ్లముందు వేళ్లాడుతున్నా అధ్యయనం చేస్తూనే వచ్చాడు. తనకు కావాల్సిన పుస్తకాలు జాబితాలు రాసి పంపి తెప్పించుకునేవాడు.అవి ఎక్కడ దొరికేది కూడా రాసి వెంటపడేవాడు. జైలులో వున్న కాలంలో మార్క్స్, ఎంగెల్సు, లెనిన్ వంటి వారి రచనలు 43పుస్తకాల నుంచి రాసుకున్న నోట్సుతో పాటు మరో 63 పుస్తకాల నుంచి ఎత్తిరాసుకున్న అంశాలు లభించాయి! చివరి క్షణాల్లోనూ ఆయన లెనిన్ విప్లవం గురించి రాసిన పుస్తకం చదువుతున్నాడనేది ప్రసిద్ధంగా తెలిసిన సంగతే.

చదవడంతో పాటు రాజకీయ భావాలు రాయడంలోనూ, భావ వ్యక్తీకరణలోనూ ఆయనకు గొప్ప పట్టు వుంది. 'భగత్ సింగ్ వీలునామా', 'నేనెందుకు నాస్తికుణ్ణయ్యాను' వంటి రచనలు ఈ విషయం నిస్సందేహంగా నిరూపిస్తాయి.ఇవే గాక ఆయన జైలు రచనలూ, ఇతర వ్యాసాలూ ఉత్తరాల సంకలనాలు వెలువడ్డాయి.ఇటీవల శతజయంతి సందర్భంలోనూ అనేక కొత్త ప్రచురణలు వచ్చాయి. వీటిని చూస్తే ఆయన వీరుడే గాక గొప్ప మేధావి కూడానని స్పష్టమవుతుంది. అదే సమయంలో ఆయన గొప్ప మానవతా వాది. స్నేహశీలి.ప్రేమ మయుడు కూడా.భగత్ సింగ్ హాస్యప్రియత్వం గురించిన కథలు అనేకం.

ఆశయాల కోసం అసువులర్పించగల త్యాగనిరతి, సాహస ప్రవృత్తి ఆయనను మహోన్నతుణ్ణి చేశాయి. స్వయంగా స్వాతంత్ర్య యోధుడైన తండ్రి కిషన్‌సింగ్ ప్రేమను చంపుకోలేక అతణ్ణి విడిపించేందుకు క్షమాభిక్షకై ఉత్తరం రాసినప్పుడు భగత్‌సింగ్ కోపం కట్టలు తెంచుకుంది.అయినా తండ్రిని నిశితంగా విమర్శిస్తూ లేఖ రాశాడు. 'నా జీవితం నా ఆశయం కంటే గొప్పది కాదు' అని ప్రకటించాడు.

పెద్ద సమస్యగా కన్పించింది. ముఖ్యంగా వారి దృష్టి భగత్ సింగ్‌పైనే వుంది. అప్పటి వరకూ ఆయన పొడగాటి కేశాలతో కడియం దువ్వెన వగైరాలతో అచ్చమైన శిక్కుగా వుండేవాడు. కాని ఢిల్లీ సమావేశం తర్వాత దాన్నిమార్చుకున్నాడు. ఇక ఇప్పుడు పూర్తిగా దొరబాబే అయ్యాడు. దుర్గాభోటె, ఆమె కుమారుడు చిన్ని శచితో కలసి బ్రిటిష్ బాబులా ప్రయాణమయ్యాడు. రాజ్‌గురు వారి నౌకరు అవతారమెత్తాడు. అలా ఆ ముగ్గురూ పోలీసుల కళ్లుగప్పి కలకత్తా మెయిల్‌లో మొదటి తరగతిపెట్టెలో దర్జాగా కూచున్నారు. పైగా వారి దగ్గర గుళ్లు నింపిన పిస్తోళ్లు కూడా వున్నాయి! కలకత్తా స్టేషన్ చేరగానే రాజ్‌గురు వారి నుంచి విడిపోయాడు. అప్పుడు కలకత్తాలో కాంగ్రెస్ కీలక సమావేశాలు జరుగుతున్నాయి. ఆ సమావేశాల దగ్గర కమ్యూనిస్టులు పెద్ద ప్రదర్శన జరిపి కాంగ్రెస్‌కు తమ అభిప్రాయాలు తెలియజేశారు. భగత్ సింగ్ వాటికి హాజరవుతున్న గదర్‌వీరుడు,కమ్యూనిస్టు నాయకుడైన సోహన్ సింగ్ జోష్‌ను కలుసుకొని కమ్యూనిస్టుల భావాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అయితే ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకు కొన్ని సందర్భాల్లో శత్రువులకు వ్యతిరేకంగా సాయుధ చర్యలు అవసరమని అనుకుంటున్నట్టు చెప్పారు.

భగత్ తల్లిదండ్రులు

పార్లమెంటుపై దాడి

తర్వాతి ఘట్టం ప్రసిద్ధమైన పార్లమెంటుపై బాంబుదాడి. 1929 మార్చి 20న మీరట్ కేసులో దేశవ్యాప్తంగా 31 మంది ప్రముఖ కమ్యూనిస్టు నాయకులను, కార్మిక నేతలను అరెస్టు చేశారు. పెరుగుతున్న ప్రజా వుద్యమాలను ముఖ్యంగా కార్మిక వర్గ పోరాటాలను అణచివేసేందుకు గాను ప్రజా భద్రతా చట్టం, కార్మిక వివాదాల బిల్లు అని రెండు శాసనాలు తీసుకురానున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వాటిని పార్లమెంటులో ప్రవేశపెడతామని ఒక వేళ అక్కడ ఆమోదం పొందకపోతే ఆర్డినెన్సుల ద్వారా అమలు చేస్తామని వైస్రాయి ప్రకటించడం భగత్‌సింగ్‌కు చాలా కోపం తెప్పించింది. భారతీయ ఎంపిలతోనే బిల్లును ఆమోదింపచేసుకోవడానికి ఇది కుట్ర అని ఆయన నిప్పులు చెరిగాడు. ఈ బిల్లుల ఆమోదానికి, కమ్యూనిస్టు నేతల అరెస్టులకు నిరసన తెలియజేసేందుకై పార్లమెంటు (సెంట్రల్అసెంబ్లీ)లో బాంబులు వేయాలని నిర్ణయించారు. ఇవి ఎవరినీ చంపడానికి కాదు. ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేయడానికి మాత్రమే. అందుకే బాంబులు వేసిన వారు పారిపోకుండా నిలబడి పట్టుబడాలని, విచారణ సందర్భంగా తమ ఆశయాలు ప్రపంచానికి చాటిచెప్పాలని భావించారు. ఈ బాధ్యత ఎవరికీ అప్పగించాలనే దానిపై తీవ్రమైన చర్చ జరిగింది. భగత్ సింగ్ అప్పటికే శాండర్స్ హత్యలో నిందితుడు గనక దొరికితే ఉరి శిక్ష ఖాయమని, అతన్ని వెళ్లవద్దని అందరూ వారించారు.అయితే ఆయన మాత్రం సంస్థ ఆశయాలు వెల్లడించవలసి వున్నందున తననే పంపించాలని తను చక్కగా వివరించగలనని భగత్ సింగ్ ఆత్మ విశ్వాసంతో చెప్పాడు. కాని వారు ఒప్పుకోలేదు. తర్వాత సుఖదేవ్ వచ్చి వారిని ఒప్పించాడు. చివరకు 1929 ఏప్రిల్8న భగత్‌సింగ్, ఘటకేశ్వర్ దత్తులు పార్లమెంటులో బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. పారిపోకుండా అక్కడే నిలబడి నినాదాలుచేసి పట్టుబడ్డారు. 'చెవిటి ప్రభుత్వానికి వినిపించడం కోసమే ఇంత పెద్ద శబ్దం చేశాం' అని గర్జించారు.

ఈ దాడి,అరెస్టులు అనంతర ప్రకటనలు భగత్ సింగ్‌ను దేశంలో గొప్ప వీరుడిగా చేశాయి.

ఐచ్ఛికంగా పట్టుబడిన భగత్ సింగ్ ఆయన సహచరులు కారాగారంలో కూడా వీరుల్లానే వ్యవహరించారు. తమ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారు. వారాల తరబడి నిరాహార దీక్షలతో ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెట్టేవారు.వారికి బలవంతంగా ఆహారం ఎక్కించడం పెద్ద సమస్యగా వుండేది.తరచూ ఆహారం శ్వాసకోశాల్లోకి పోయి వుక్కిరి బిక్కిరయ్యేవారు. వారిలో ఒకరైన జతీంద్రనాథ్ మూడు మాసాల పైగా నిరాహార దీక్షతో ప్రాణాలర్పించాడు. పోరాటంతో పాటు అంతులేని అ ధ్యయనం కూడా(బాక్సు చూడండి) కకోరి విప్లవ దినం పాటించారు. లెనిన్ జన్మ దినం జనవరి 21న ఎర్ర రిబ్బన్లతో కోర్టుకు హాజరయ్యారు.



బాంబులు విసిరిన కేసు 1929 'మే' 7న విచారణ కొచ్చింది.భగత్‌సింగ్, భటుకేశ్వర్ దత్‌లు 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ బోనులో ప్రవేశించారు. సామ్రాజ్యవాదం నశించాలని నినదించారు.అప్పటి నుంచి తర్వాతి రెండేళ్లలోనూ అవే అవే భారతీయ హృదయాంతరాళాలలో మార్మోగుతూ వచ్చాయి. బ్రిటిష్ వారి కోర్టులు, జైళ్లు దద్దరిల్లిపోయాయి. దేశ వ్యాప్తంగా కోట్లాదిమందిని సమరోన్ముఖులను చేశాయి. దాని



ప్రభావంతో దేశంలో యాభై వరకూ తీవ్రవాద కేసులు నమోదైనాయి. బాంబులు విసరడాన్ని సమర్థించుకుంటూ వారు చేసిన చారిత్రిక ప్రకటనలో విప్లవం అన్న పదానికి సమగ్రమైన అర్థం ఇచ్చారు.

ఈ కేసు విచారణ సాగుతుండగానే రాజ్‌గురు, సుఖదేవ్ కూడా పట్టుబడ్డారు. బాంబుదాడిలో యావజ్జీవ శిక్ష పడింది. ఈ ముగ్గురిపై శాండర్స్ హత్య, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర ఆరోపణలపై మరో విచారణ సాగింది. అందరూ వూహించినట్టే ఉరిశిక్ష పడింది. అప్పటి నుంచి దేశంలో ప్రతివారూ ఆయనను తమ అభిమాన పాత్రుడిగా భావించారు.ప్రతి కళాశాలలో, పతి గృహంలో ఆయన చిత్ర పటాలు వెలశాయి. ఉరిశిక్ష విధించిన తర్వాత కూడా జైలులో వారి దినచర్యలో గాని, చర్చలలో గాని అధ్యయనంలో గాని ఏ మాత్రం మార్పు రాలేదు. పరామర్శించే వారి బాధను తగ్గించే మాటలు చెప్పారు.అయినా అందరిలో శోకోద్విగ్నత.

1931 మార్చి 23. రాజ్‌గురు ఉదయాన్నే లేచి మిత్రులను కూడా లేపాడు..జైలు చీఫ్ వార్డెన్ చాతర్ సింగ్‌కు ఉరిశిక్ష ఉత్తర్వులు అందాయి. తలారి వచ్చి భగత్ సింగ్‌ను ప్రార్థన చేసుకోవలసిందిగా పవిత్ర గ్రంథం ఇవ్వబోయాడు. తాను నాస్తికుడుగా బతికానని చివరి వరకూ అలాగే వుంటానని అన్నాడు. సాయంత్రం జైలు అధికారి వచ్చాడు. అప్పుడు భగత్‌సింగ్, లెనిన్ రాసిన 'రాజ్యాంగ యంత్రం - విప్లవం' చదువుతున్నాడు. 'ఒక్క నిముషం. ఒక విప్లవ కారుడు మరో విప్లవకారుడిని కలుసుకుంటాడు'అని బయిలుదేరాడు. మిగిలిన ఇద్దరూ వచ్చి కలిశారు. "విప్లవం వర్ధిల్లాలి' నినాదాల మధ్య వారు ఉరికంబానికేసి నడిచారు. చివరి నిముషంలో వారి పెదవులపై ఒక పాట-'మాతృభూమిపై నా ప్రేమ మరణానంతరం కూడా హృదయాన్ని వదలిపోదు. ఆ పరిమళం నా చితాభస్మంలో సైతం వుంటుంది'

23 ఏళ్ల భగత్‌సింగ్‌ను, రాజ్‌గురు సుఖదేవ్‌లను ఉరితీసిన తర్వాత కూడా ప్రభుత్వానికి భయం వదల్లేదు. వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకుండా రహస్యంగా సట్లెజ్ నదీ తీరాన అంత్యక్రియలు జరిపించారు.

అయినా భగత్ సింగ్ బలిదానం దేశాన్ని అట్టుడికించింది. లక్షల ఇళ్లలో వంట చేసుకోలేదు. వూరూరా నిరసన మిన్నంటింది. ఆ రోజున దేశంలో జరిగిన వివిధ ఘటనలలో పందమంది చనిపోయారు. లక్షలాది మంది



నిరాహార దీక్షలు చేశారు.మామూలుగా స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేనివారు కూడా చలించి పోయారు.ఇర్విన్ వొడంబడిక సందర్భంగా భగత్‌సింగ్ ఉరిశిక్ష రద్దుకై పట్టుపట్టని గాంధీపై నాటికీ నేటికీ ఒక ఆగ్రహం మిగిలిపోయింది.

కాని భగత్ సింగ్ త్యాగం సాహసం వృధా పోలేదు. ఇప్పటికీ ఆయన పేరు విప్లవానికి పర్యాయపదంగా వెలుగొందుతున్నది.సట్లెజ్ తీరాన కట్టిన ఆయన సమాధిని ఆరుద్ర 'తేజ్‌మహల్' అని వర్ణించాడు. 23 ఏళ్లకే దేశంకోసం ప్రాణాల ర్పించిన ఆ వీర పుత్రుడి శత జయంతిని దేశం ఘనంగా నిర్వహించి నివాళులర్పించింది. ఆయన ఉత్తేజం తరాల అంతరాలను అధిగమించి అజరామరంగా కొనసాగుతున్నది. ఈ విషయంలో ఆయనను చేగువేరాతో పోల్చగలం.

భగత్ సింగ్ అంటే ఇంక్విలాబ్!

❋

ఆజాద్

వతన్ కే లోగ్!

భగత్ సింగ్ లాగే ఆయన మిత్ర బృందం యావత్తూ సాహసికతకూ చెప్పుకోదగింది. వారి సర్వసేనాధిపతి చంద్రశేఖర్ ఆజాద్. పేరులోనే ఆజాద్ వున్నవీరుడు. ఆయనతో పాటు ఉరికంబమెక్కిన సుఖదేవ్ రాజ్‌గురులు ఆయనకు అత్యంత సన్నిహిత సహచరులు. సాహసికులు.

రాజ్‌గురు మహారాష్ట్రలోని ఖేడా గ్రామంలో 1908 ఆగష్టు 24న జన్మించాడు. చిన్నప్పుడే తండ్రిని పోగొట్టుకున్నాడు. పెద్దలు దండించడం రుచించక ఇంట్లోంచి వెళ్లి పోయాడు.ఒక ఉపాధ్యాయుని సహాయంతో నౌకరుగా పనిచేస్తూ సంస్కృతం చదువు కున్నాడు.పేదరికం ప్రభావం ఏమిటో చిన్నప్పుడే చవిచూశాడు. నియమ నిష్ఠాగరిష్టుడుగా వుండేవాడు. తర్వాత కాలంలో డ్రిల్ మాష్టారుగా పనిచేస్తూ విప్లవ కారుడైనాడు.అన్ని ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొనేవాడు.అయితే మనిషి ఎక్కువగా మాట్లాడేవాడు కావడం వల్ల ఒకోసారి రహస్యాలు దాగేవి కావంటారు. మొదట్లో అరెస్టు కాకపోయినా అ వాచాలతే అతన్ని పట్టించిందని అంటారు. అయితే పట్టుబడినందుకు విచారించకపోగా స్నేహితులను కలుసు కుంటాననంటూ ఆయన జైలులోకి కేరింతలు కొడుతూ వెళ్లాడు.ఉరిశిక్ష వేసిన తర్వాతనైతే అసలే పట్టపగ్గాలు లేకుండా పోయాయట. ఆ రోజున అందరికన్నా ముందు లేచి పాటలు పాడుతూ హడావుడి చేసింది రాజ్‌గురునే!

సుఖదేవ్ పూలకంటే సున్నితమైనవాడూ,రాతికంటే కఠినమైన వాడూ అని వారి సహచరుడైన శివవర్మ అభివర్ణిస్తాడు. పల్లెటూరి బైతు అని రహస్య నామం ఇవ్వబడిన సుఖదేవ్ దుస్తుల పట్ల చాలా అలక్ష్యంగా వుండేవాడట. స్నేహితులకు మాత్రం అన్నీ సమకూర్చుతుండేవాడు. అధ్యయనంలో భగత్‌సింగ్ తర్వాత స్థానం ఆయనదే. మరీ ఎక్కువ పుస్తకాలు చదవకపోయినా మంచి జ్ఞాపకశక్తి. అన్ని విషయాల్లోనూ చాలా నిర్దిష్టంగా నిశితంగా మాట్లాడేవాడు. భగత్‌సింగ్‌కు అందరికన్నా సన్నిహితుడు కూడా. పార్లమెంటులో బాంబులు వేసి పార్టీ సిద్ధాంతాలు వివరించాలంటే భగత్ సింగ్‌నే పంపించాలని పట్టుబట్టి తర్వాత అందుకు వ్యక్తిగతంగా ఎంతగానో విచారించిన కోమల హృదయుడు. కోర్టులోనూ ఆచితూచి మాట్లాడేవాడు.చివరి రోజుల్లో గాంధీజికి లేఖ రాస్తూ ఆయనకూ విప్లవకారులకూ వుండే తేడాను అద్భుతంగా పేర్కొన్నాడు. భయమెరుగని నిజమైన వీరుడు. విప్లవ కారుడు సుఖదేవ్!. భగత్‌సింగ్ సహచరులు అజయ్‌కుమార్ ఘోష్, శివవర్మ, కిశోరీలాల్, తదితరులు చాలా మంది తర్వాత కమ్యూనిస్టులయ్యారు. వారంతా వతన్‌కే లోగ్!!



రాజగురు

సుఖదేవ్

కథ

కథలొద్దు

సరిదే నాగేశ్వరరావు

నా దృష్టి పార్కులో అడుక్కుంటున్న భిక్షగత్తె మీద పడింది. చెదిరిన జుత్తు. చంకలో ఏడాది నిండని పిల్లవాడు.. భుజాన జోలె.. విషాదం నిండిన ముఖం.. మూర్తీభవించిన దైన్యంలా ఉంది. పార్కులోకి వచ్చేవారిని అడుక్కొంటోంది. పావలా ధర్మం చేయమని వేడుకుంటోంది. రెండు రూపాయలొస్తే చాలు బిడ్డ ఆకలి తీర్చొచ్చనే ఆశతో వచ్చేవారి కాళ్లావేళ్లా పడుతోంది. ఒకరిద్దరు వేస్తున్నారు. చాలా మంది అసహ్యంగా ముఖం పెట్టుకుని దూరంగా వెళ్ళిపోతున్నారు. మరి కొందరైతే బహిరంగంగానే ఆమె మీద కోపం ప్రదర్శిస్తున్నారు. నేను ఆమెనే గమనిస్తున్నాను. ఈలోగా ఎక్కడినుంచి వచ్చాడో.. పార్కు వాచ్‌మెన్ కర్ర తీసుకుని అదిలించాడు. కొట్టడానికి వెంటబడ్డాడు.



హమ్మయ్య...! కథ పూర్తైంది.. దీన్ని పూర్తి చేయడానికి వారం రోజుల నుంచి కుస్తీ పడుతున్నాను. మొత్తానికి నేను అనుకున్న రీతిలో పూర్తి చేయగలిగాను. అభ్యుదయం, కష్టం, మానవత్వం, మాననీయ కోణం అన్నీ సమపాళ్లలో పండించగలిగాననే తృప్తి కలిగింది. మరోసారి కథను ఆసాంతం చదివి, స్నానానికి లేచాను.

సాయంత్రం అయిదైనా బయట ఇంకా ఎండ పొడ తగ్గలేదు. ప్రతి రోజూ సాయం వేళ అలా పార్కు వరకూ వెళ్లి చల్లగాలి పీల్చుకోవడం నా దినచర్యలో భాగం. పైగా ఈ రోజు నా కథ పూర్తి చేసిన ఆనందం నన్ను పార్కు వైపు లాగుతోంది. స్నానం పూర్తి చేసి శ్రీమతితో చెప్పి బయటకు అడుగు పెట్టాను. నెమ్మదిగా చల్లగాలి వీస్తోంది. నేను రామా థియేటర్ సెంటర్‌కు వచ్చే సరికి నన్ను దాటుకుని ఆటోలూ, మోటారు సైకిళ్ళూ వెళ్లిపోతున్నాయి. ఊరు బాగా మారిపోయింది. వాహనాల రొద, కాలుష్యం ఎక్కువై పోయాయి. నా తరం వచ్చేసరికి చల్లనిగాలి పీల్చుకోవడానికి, కాస్త పచ్చని మొక్కను చూడడానికీ, అరనవ్వు నవ్వే పూబాలను పరికించడానికి ఈ పార్కులైనా ఉన్నాయి. తర్వాతి తరం వాళ్లకి పార్కులూ అరుదైపోయి గంటకు ఇంతని వసూలు చేసే రోజులూ, పిల్లగాలి ఛాంబర్లూ వచ్చినా ఆశ్చర్యపోలేం. రోజులు అలా మారిపోయాయి.

నా చిన్న తనంలో చల్ల గాలికోసం అలా ఊరి బయటికి వెళ్తే చాలు ఎవరో కవి అన్నట్టు 'భూమికి పచ్చాని రంగేసినట్టు' పొలాలు.. ఆరణాల తెలుగు పడుచు కట్టిన చీరలా ఒంపులు తిరిగిన పిల్ల కాలువలపై నుంచి వచ్చే చల్లని మారుతం.. 'ఏరా బాగున్నావా.. పొద్దోతుంది. బేగొచ్చేయ్.. పురుగూ పుట్రా ఉంటాయ్..' అని ఆప్యాయంగా పలుకరించే గ్రామస్తులూ.. పలుపు తెంపుకుని పరుగులు తీసే కోడెగిత్తలూ.. కనిపించేవి.. ఇప్పుడు వాటిని సినిమాల్లోనూ, సీరియళ్ళలోనూ చూడాల్సి వస్తోంది. ఇక నా పిల్లలకు ఇవన్నీ చెప్పినా అర్థం అయ్యే పరిస్థితి లేదు. ఇప్పటికే నేను మాట్లాడే చాలా మాటలకు వాళ్లకు అర్థం తెలీక మళ్లీ అడుగుతుంటారు. కాన్వెంట్ చదువులు మరి.

నెమ్మదిగా స్టువార్టు పేట వీధి వరకూ వచ్చాను. కథ పూర్తి చేసిన ఆనందం నా చేత వేగంగా అడుగులు వేయిస్తోంది. ఇది నా మొదటి కథ కాదు. గతంలోనూ చాలా కథలు రాశాను. అభ్యుదయం, సమాజాన్ని కొత్త కోణంలో ఆవిష్కరిస్తాననే పేరుంది. సామాజిక సమస్యలకు నాదైన శైలిలో పరిష్కారం చూపుతానని నా మిత్రులు తరచూ చెబుతుంటారు. అందుకే ఈ సారి కథలోనూ అదే పంథా కొనసాగించాను. అదే నాకు రచయితగా గుర్తింపు తెచ్చింది కూడా.

పార్కు సమీపించాను. చిన్నమాంబ పార్కు. పిఠాపురం మహారాజా తన ప్రియమైన చిన్న భార్య పేరున నిర్మించిన పార్కు అది. రాజుగారి కోటలాగానే పార్కూ శిథిల స్థితికి వచ్చింది. ఫ్లై ఓవర్ దాటి సైబర్ పార్కులోకి ప్రవేశించాను. జనం చాలా పల్చగా ఉన్నారు. అక్కడక్కడా మిగిలిన చెట్ల నీడన సేద తీరుతున్నారు. పార్కుకి ఆనుకుని ఉన్న నాలుగు రోడ్ల కూడలి రణగొణ ధ్వనులతో ఉంది. ఆ శబ్దాలను పార్కులోని చెట్లు అడ్డుకోలేక పోతున్నాయి. 'సామర్లకోట.. కాకినాడ.. దివిలి.. పెద్దాపురం..' ఆటోవాలాల అరుపులు లోపలికి వినిపిస్తున్నాయి.

నా దృష్టి పార్కులో అడుక్కుంటున్న భిక్షగత్తె మీద పడింది. చెదిరిన జుత్తు. చంకలో ఏడాది నిండని పిల్లవాడు.. భుజాన జోలె.. విషాదం నిండిన ముఖం.. మూర్తీభవించిన దైన్యంలా ఉంది.

పార్కులోకి వచ్చేవారిని అడుక్కొంటోంది. పావలా ధర్మం చేయమని వేడుకుంటోంది. రెండు రూపాయలొస్తే చాలు బిడ్డ ఆకలి తీర్చొచ్చనే ఆశతో వచ్చేవారి కాళ్లావేళ్లా పడుతోంది. ఒకరిద్దరు వేస్తున్నారు. చాలా మంది అసహ్యంగా ముఖం పెట్టుకుని దూరంగా వెళ్ళిపోతున్నారు. మరి కొందరైతే బహిరంగంగానే ఆమె మీద కోపం ప్రదర్శిస్తున్నారు. నేను ఆమెనే గమనిస్తున్నాను. ఈలోగా ఎక్కడినుంచి వచ్చాడో.. పార్కు వాచ్‌మెన్ కర్ర తీసుకుని అదిలించాడు. కొట్టడానికి వెంటబడ్డాడు. అతను విసిరే కర్ర తనను కాక బిడ్డను తాకుతుందనే ఆందోళనతో ఆమె పిల్లాడిని తనలో పొదువుకుంటూనే రోడ్డు మీదకు పరిగెత్తింది. ఎదురుగా వస్తున్న లారీని గమనించే లోగానే..! అది ఆమెను గుద్దుకొంది. భిక్షగత్తె చేతిలోని బిడ్డ జోలె సహా దూరంగా పడ్డాడు. ఆమె పైనుంచి లారీ వేగంగా వెళ్ళిపోయింది. ఒక్కసారిగా హాహాకారాలు

రేగాయి. రక్తపు మడుగులో భిక్షగత్తె శవం. దూరంగా పడిన పిల్లవాడు ఆ అదటు నుంచి తేరుకుని గుక్కపట్టి ఏడుస్తున్నాడు. బిడ్డ వైపే ఆమె చూపులున్నాయి. కాని వాటిలో జీవం లేదు.

తల్లి కోసం ఆ బిడ్డ వెదుకుతూ వచ్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న తల్లి శవాన్ని చిన్ని చేతితో కొడుతూ లేపుతున్నాడు. పిలిచాడు.. పిలిచాడు.. ఏడ్చాడు.. అయినా ఆ చిన్నారి గోదు ఆ తల్లి చెవికి చేరలేదు. శాశ్వత నిద్రపోతూనే ఉందా పిచ్చితల్లి. చూపు మాత్రం తన చిన్నారిని చూస్తూనే ఉంది.

ఆకలనిపించిందో ఏమో..! భిక్షగత్తె చనుకట్టును తడుముతున్నాడు ఆ చిన్నారి.. పాలందలేదని కోపంతో చిన్నిపిడికిలితో ఆమె గుండెలపై కొడుతున్నాడు. చిట్టి చేతులతో భిక్షగత్తె తలను తనవైపు తిప్పుకుంటున్నాడు. ఆ దృశ్యం చుట్టూ ఉన్న జనాన్ని కదిలించింది.

నిమిషం వరకూ తనకు వెచ్చదనాన్నిచ్చిన తల్లి ఒడి చల్లబడడం పిల్లవాడు గమనించాడేమో.. తెలిసీ తెయని భావమో.. చుట్టూ చేరిన జనాన్ని చూసిన భయమో ఒక్కసారిగా గుక్కపట్టి ఏడుస్తున్నాడు. అది చూసిన వారి హృదయాలు ద్రవిస్తున్నాయి.

భిక్షగత్తె జోలె నుంచి చిల్లర దూరంగా పడి ఉంది. అది ఆ బిడ్డ ఆకలి తీర్చదు. తీర్చే తల్లి అక్కడ లేదు..! అరగంట క్రితం ఆమెకు భిక్షం వేయడానికి విసుక్కున్నవాళ్ళూ.. ఆమెను తిట్టిన వాళ్ళు సైతం "అయ్యో.. పాపం!" అంటున్నారు. ఆమె మరణానికి పరోక్షంగా కారకుడైన పార్కు వాచ్‌మెన్ ఆ దరిదాపుల్లో లేడు.

పోలీసులు వచ్చారు. పంచనామా.. ఫార్మాలిటీలు రొటీన్‌గా జరిగిపోయాయి. మునిసిపాల్టీ బండి వచ్చి భిక్షగత్తె శవాన్ని తీసుకుపోయింది. జనం ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు. నిమిషాల్లో ట్రాఫిక్ యథాతథంగా మారింది. పిల్లాడు ఏడుస్తూనే ఉన్నాడు.

నల్లని రోడ్డుపై ఎర్రని మడుగు ఘోరానికి సాక్ష్యంగా నిల్చింది. మరికొద్దిసేపటికి ఆ రక్తపు మడుగూ ఎండి నల్లని రోడ్డులో కలిసిపోయింది. పిల్లాడు ఏడుస్తూనే ఉన్నాడు.

జనం ఎవరూ ఆ పిల్లాడిని పట్టించుకోవడం లేదు. తల్లి మృతదేహాన్ని తరలించిన మున్సిపాల్టీ వాళ్ళూ, పంచనామా చేసిన పోలీసులూ.. ఆమెను తరిమి మరణానికి కారకుడైన వాచ్‌మెన్.. చుట్టూ ఉన్న జనంలో ఆడవాళ్ళూ.. మగవాళ్ళూ.. వృద్ధులూ.. యువకులూ.. ధనికులూ.. మధ్యతరగతి వాళ్ళూ.. కూలీలూ.. ఉద్యోగులూ.. నాయకులూ.. వ్యాపారులూ.. తల్లులూ.. పిల్లలూ.. అందరూ.. అందరూ.. ఉన్నారు. ఎవరూ పట్టించుకోలేదు.

"వాళ్ళు సరే.. మరి నీ మాటేమిటి?" నాలో ఎక్కడో అట్టడుగున ఉన్న అభ్యుదయ వాది ప్రశ్నించాడు. అవును నిజమే వాళ్లందరూ పట్టించుకోలేదని గోల చేస్తున్న నేను మాత్రం చేసిందేమిటి? పార్కులో కూర్చుని గోల పెడ్తున్న పిల్లాడినీ, అతనిని పట్టించుకోని జనాన్ని చూస్తూ గడుపుతున్నాను. మరి నేను మాత్రం చేసింది.?

పిల్లాడిని ఇంటికి తీసుకు వెళితే..? నా ఇద్దరు పిల్లలతో పాటూ వాడినీ పెంచితే? ఒక్క క్షణం నాకనిపించింది. అమ్మో వైదితో పడగలమా.. "నన్ను అడక్కుండా ఎవరో పిల్లాడిని అందునా అడుక్కునేదాని పిల్లాడిని ఇంటికి తీసుకొస్తారా? వాడి కులమూ తెలీదు, గోత్రమూ తెలీదు, అలాంటిది మన ఇంట్లో, మన పిల్లలతో సమానంగా ఎలా పెంచుతామనుకున్నారు? మీకొచ్చే బెత్తెడు జీతంతో ఇద్దరు పిల్లలను చదివించడమే కష్టమవుతోంది. వాళ్లకి మరొకడు తోడా.. ఈ పిల్లాడితో మీ చావేదో మీరు పడండి. నేను మా పుట్టింటికి వెళ్ళిపోతున్నా.." అంటే అమ్మో.. చాలా కష్టం.

పిల్లాడిని ఇంటికి తీసుకు వెళ్లాలనే ఆలోచన మానుకున్నాను. పోనీ ఏదైనా అనాథాశ్రమంలో చేర్చితే.. పిఠాపురంలో అలాంటివి లేవు. కాకినాడ తీసుకువెళ్ళాలి. అక్కడ మాత్రం వాళ్ళు పిల్లాడిని ఊరికే చేర్చుకుంటారా? పదో పరకో డొనేషన్ ఇవ్వాలి. ఇదో తలనొప్పి, పైగా ఈ వ్యవహారం పూర్తయ్యే వరకూ వాడిని చచ్చినట్లు ఇంట్లోనే ఉంచాలి. వైదితో గోల తప్పదు. అయినా మనకెందుకొచ్చిన గోల. కామ్‌గా మన దారిన మనం పోతే పోలా..!!

నాలో కొడిగడుతున్న అభ్యుదయ వాదిని మెటీరియలిస్టు పూర్తిగా అణిచేశాడు.

నెమ్మదిగా పచ్చికలోంచి పైకి లేచా. పిల్లాడి ఏడుపు ఇంకా వినిపిస్తూనే ఉంది. నాకు తెలుసు తప్పు చేస్తున్నానని, అయినా నాలోని మధ్యతరగతి మనస్తత్వం నన్ను తొందరపెడుతోంది. ఇంటి వైపు అడుగులు వేయిస్తోంది.

పిల్లాడి ఏడుపు నన్ను నిలదీస్తోంది. "ఇదేనా నీ అభ్యుదయవాదం.. మానవత్వం.. మానవత్వం మానవ సంబంధాల విశ్లేషణ.. సమాజ సమస్యలకు ఇచ్చే పరిష్కారం?"

వేగంగా అడుగులు వేస్తున్నాను ఒక్కసారిగా పిల్లాడి ఏడుపు ఆగిపోయింది.. ఆశ్చర్యపోయినా నేను వెనుదిరిగి చూశాను. ఎవరో భిక్షగత్తె పిల్లాడిని అక్కున చేర్చుకుంటోంది. ఆమె కళ్లల్లో తన భిక్షాటనకో ఆసరా దొరికిందనే ఆనందం. పిల్లాడు తల్లి ఒడి వెచ్చదనం కోసం వెదుక్కుంటున్నాడు.
నా మనస్సు కొంత శాంతించింది. పిల్లాడికి ఏదో ఒక ఆసరా దొరికింది.. అయినా ఘర్షణ ఆగలేదు. నేను రాస్తున్నదీ సమాజానికి చెబుతున్నదీ ఏమిటీ? నా ప్రవృత్తి ఏమిటి? రాసేవి శ్రీరంగ నీతులు.. అయినప్పుడు వాటిని ఆచరించగల సత్తా.. మానసిక పరిపక్వతా రచయితలో ఉండాలి. మరి నా పరిస్థితి...?

ఇంటికి చేరుకున్న నేను నేరుగా నా డ్రాయింగ్ రూమ్‌కు వెళ్లాను. టేబుల్‌పై నేను పూర్తిచేసిన కథ నన్ను వెక్కిరిస్తున్నట్లు అనిపించింది. ఆ కాగితాలను చేతుల్లోకి తీసుకున్నాను. నిప్పు కణాలు.. నా చేతులను కాల్చుతున్నట్లు అనిపించింది. అవును అభ్యుదయాన్ని ఆచరణలో పెట్టలేని నేను ఆ మాట రాయడానికి కూడా తగననిపించింది. వెంటనే ఆ కాగితాలను ముక్కలుగా చింపేశాను. అప్పుడే టీ కప్పుతో వచ్చిన వైది నా చర్యకు ఆశ్చర్యపోయింది.

"అదేమిటండీ! వారం రోజులు కష్టపడి రాసిన కథను అలా చింపేశారే.?"

"ఇది కథ కాదు వైదీ.. అబద్ధాల పుట్ట. దీనిని జనంలోకి పంపి రచయితగా బతికి.. మనిషిగా నేను చచ్చే కంటే.. ఆచరించలేని అభ్యుదయాన్ని రాయకపోవడమే మంచిదని నిర్ణయించుకున్నాను. ఈ కథే కాదు. ఇక ఏ కథా నేను రాయను. ఇక రాయలేను. ఎందుకంటే ఇక ముందు రాయడానికి పెన్ను తీసుకుంటే నా చెవులకు ఆ భిక్షగత్తె పిల్లాడి ఏడుపే వినిపిస్తుంది. నా చేతగాని తనం పరిహసిస్తుంది. అందుకే ఇక కథలు రాయను" దృఢంగా చెప్పాను.

నా మాటలు వైదికి అర్థం కాలేదు. "ఈ మనిషి ఇంతే" అనుకుందేమో..! టీ కప్పు నా చేతిలో పెట్టి వెనుదిరిగింది.

❋

పిల్లాడి ఏడుపు నన్ను నిలదీస్తోంది. "ఇదేనా నీ అభ్యదయవాదం.. మానవత్వం.. మానవత్వం మానవ సంబంధాల విశ్లేషణ.. సమాజ సమస్యలకు ఇచ్చే పరిష్కారం?"
వేగంగా అడుగులు వేస్తున్నాను ఒక్కసారిగా పిల్లాడి ఏడుపు ఆగిపోయింది.. ఆశ్చర్యపోయినా నేను వెనుదిరిగి చూశాను. ఎవరో బిక్షగత్తె పిల్లాడిని అక్కున చేర్చుకుంటోంది. ఆమె కళ్లల్లో తన బిక్షాటనకో ఆసరా దొరికిందనే ఆనందం. పిల్లాడు తల్లి ఒడి వెచ్చదనం కోసం వెదుక్కుంటున్నాడు.
నా మనస్సు కొంత శాంతించింది. పిల్లాడికి ఏదో ఒక ఆసరా దొరికింది.. అయినా ఘర్షణ ఆగలేదు. నేను రాస్తున్నదీ సమాజానికి చెబుతున్నదీ ఏమిటీ? నా ప్రవృత్తి ఏమిటి? రాసేవి శ్రీరంగ నీతులు.. అయినప్పుడు వాటిని ఆచరించగల సత్తా.. మానసిక పరిపక్వతా రచయితలో ఉండాలి. మరి నా పరిస్థితి...?

దొంగరాముల వారి అసలు కథ...!

డా॥ జె.పి.వైద్య

గుడివాడలో 'గుణ సుందరి' చిత్ర ప్రదర్శన సందర్భంగా కె.వి. రెడ్డి గారు వచ్చారు. థియేటర్ యజమాని కాజ వెంకట్రామయ్యగారు వారితోపాటు కొంత మంది ఆత్మీయులకు విందు ఏర్పాటు చేశారు. భోజనాల మధ్యలో 'మీ గుడివాలో మధుసూధన రావు ఎవరండీ? మా 'పోతన' చిత్రం రిలీజైనప్పడు 'ఎక్సలెంట్' అనీ - 'వేమన' రిలీజైనప్పడు 'గుడ్ బట్ క్లాస్' అనీ టెలిగ్రాములిచ్చారు. ఆయన విశ్లేషణ చాలా గొప్పది. పోతన సూపర్ హిట్.. వేమన ఏవరేజ్‌గా ఆడింది. ఆయన విమర్శనాశక్తి, ఖచ్చితమైన ఆలోచనలు నాకు బాగా నచ్చాయి' అన్నారు కె.వి. గారు. వెంట్రావుగారు పక్కనే శాంతంగా భోజనం చేస్తున్న మధుసూధన రావు గారిని చూయించి 'ఈయనే...!' అంటూ పరిచయం చేశారు. అది వారి తొలి పరిచయం.

సినిమా ప్రపంచం రంగుల మాయాజాలం.... మూడు నాలుగు దశాబ్దాల క్రితం శ్వేతశ్యామ వర్ణాల మాయానిలయం. తెర... చాలా ముఖ్యమైనది. సినిమాలు లేని రోజుల్లోనూ 'తెర'కు ఎనలేని గుర్తింపు ఉండేది. తెర కట్టినప్పుడు - తీసినప్పుడు నాటకాలు రాజ్యమేలాయి. తెర వెనుక తోలు బొమ్మల రాజ్యామూ ఉండేది. తెరమీద కదలాడే మాట్లాడని బొమ్మల రాజ్యం "మూకీ". తర్వాత 'టాకీ'.... ఆ తర్వాత రంగుల మాయల జాదూ వ్యాపించి లక్షల కోట్ల జనాలను తెర చుట్టూ అంటుకునేలా చేసింది. గేవా కలర్... టెక్నికలర్... ఈస్ట్‌మాన్ కలర్... సినిమా స్కోప్ ....డాల్బీ...డి.టి.యస్.... అదో అంతులేని ప్రయాణం...! సినిమా తీసేవాళ్ళకున్న కష్టాలు వారివే! చూసేవారిది అంతులేని ఆనందం.. కేరింతలూ.. అరుపులూ... లొల్లి....! ఫస్ట్ డే, ఫస్ట్ షో కోసం తిండి తిప్పలు మాని, కాళ్ళూ, చేతులు విరగ్గొట్టుకునైనా సరే సినిమా చూసి తరించే వాళ్ళు నేటికీ లక్షల్లో ఉన్నారు.

సినిమా దునియా నిరంతరం సాగే 'రంగీన్ చరిత్ర'...కాని, కొందరే చరితార్థులై 'చరిత్ర' సృష్టించారు. ప్రతీ సంవత్సరం వందల సంఖ్యలో చిత్రాలు తీసినా, జనాకర్షణతో పాటు కాసిని కాసుల 'ఘల్లు ఘల్లు'లను స్వంతం చేసకునేవి కొన్ని మాత్రమే. తెరమీద నటీనటులు... సంగీతం.. ఛాయా చిత్రకారుడి నైపుణ్యం... ఇంకా పరీక్షగా చూసేవాళ్లకు 'ఎడిటింగ్'.... డైలాగులూ పాటలూ...! తెరవెనక సాంకేతిక నిపుణులూ.. నిర్మాతలూ... దర్శకులూ... పంపిణీదారుల ప్రదర్శనకారుల... థియేటర్ యజమానుల చరిత్ర...!

ఈ కంప్యూటర్ యుగంలోనూ అద్భుతాలను సృష్టిస్తున్న సినిమా, అరకొర సౌకర్యాలు మాత్రమే ఉన్న అలనాటి పాత రోజుల్లోనూ అద్వితీయమైన 'చరిత్ర' సృష్టించింది.

చలన చిత్ర నిర్మాణం 'గోలీలాట' కాదు. అది ఒక మహాయజ్ఞం. ఎవరో చెప్పినట్టు... 'నిర్మాత ఋత్వికుడు... దర్శకుడు సూత్రధారి.... సమిధల్లాంటి, చాకుల్లాంటి, ప్రతిభాపాటవాలున్న నటీనట వర్గం, సాంకేతిక నిపుణులూ, కొండంత "రూకల కొండ' అండ.... ఉన్నా, మిగిలిందంటా అశ్వమేధ యజ్ఞం కన్నా క్లిష్టతరమైన తతంగం.

చక్కటి కథ... వినసొంపైన అందమైన సంగీతం... అంటే నిఖార్సైన దర్శకత్వం... ప్రాణం పోసి పాత్రల్లో జీవించే నటీనటులు.. అన్నింటికన్నా అతి ముఖ్యమైనది. ప్రాణం పోసి పాత్రల్లో జీవించే నటీనటులు. అన్నింటికన్నా అతి ముఖ్యమైనది. ఎంత అవకతవక మహా గబ్బు కంపు చిత్రమైనా ఓపికతో నేల టిక్కట్టు మీద సుఖాసీనులమై అరమోడ్పు కళ్ళతో తెరమీద క్షణాల్లో పాకిపోయే మనలాంటి సినిమా పిచ్చోళ్ళు... అభిమానులు! బస్! సినిమా... సూపర్ డూపర్ హిట్!!.

మనం ఏమిటో ? మన తడాఖా ఏమిటో? అప్పుడప్పుడు మనకే అర్థం కాదు. అర్దెషిర్ ఇరానీ, హెచ్.ఎమ్. రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం, సి.పుల్లయ్య, బి.యన్.రెడ్డి, జెమినీ వాసన్, నాగయ్య, వాహినీ... విజయా, బి. నాగిరెడ్డి, చక్రపాణి, ఎల్.వి. ప్రసాద్. దగ్గర్నుంచి నేటి 'హ్యాపీ డేస్' శేఖర్ కమ్ముల దాకా చరిత్ర సాగుతూ వచ్చింది.

అయితే ఏ రోజైనా 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అన్నదే నిఖార్సైన సత్యం! అందుకే కొంత ఆ పాత 'మధురాలు' గురించి....!!!

1939 ప్రాంతంలో వాహిని ఎంతో పేరున్న సంస్థ.. కె.వి. రెడ్డి గారు కొన్ని కారణాలతో బయటికొచ్చారు. ఆయనకున్న పేరు బహుదొడ్డది. 'మాతో రండి మా సినిమాలకు దర్శకులుగా రండి...' అంటూ ఎన్నో సంస్థలు ఆయన కోసం 'క్యూ' కట్టాయి.

అప్పటికే హీరో నెంబర్ వన్‌గా వెలుగుతున్న 'అక్కినేని'- మధుసూధనరావు గారు కలసి, కె.వి. రెడ్డి గారిని కలిశారు. నాగేశ్వరరావు అంతటి హీరోను డైరెక్ట్ చేయాలని ఆయనకూ, అంతటి డైరెక్టర్‌తో కలసి నటించాలని మన హీరోకూ ఉబలాటంగా ఉంది. ఆ రోజుల్లో మధుసూధనరావు గారు నటకళా పరిషత్ జాయింట్ సెక్రటరీ. సమీక్షలవీ బాగా ఓపిగ్గా రాసేవారు. క్లారిటీతోనూ, నిస్సంకోచంగానూ ఉతికేసేవారు.

అలనాటి గమ్మత్తు ముచ్చట!

గుడివాడలో 'గుణ సుందరి' చిత్ర ప్రదర్శన సందర్భంగా కె.వి. రెడ్డి గారు వచ్చారు. థియేటర్ యజమాని కాజ వెంకట్రామయ్యగారు వారితోపాటు కొంత మంది ఆత్మీయులకు విందు ఏర్పాటు చేశారు. భోజనాల మధ్యలో 'మీ గుడివాడలో మధుసూధన రావు ఎవరండీ? మా 'పోతన' చిత్రం రిలీజైనప్పుడు 'ఎక్సలెంట్' అనీ - 'వేమన' రిలీజైనప్పుడు 'గుడ్ బట్ క్లాస్' అనీ టెలిగ్రాములిచ్చారు. ఆయన విశ్లేషణ చాలా గొప్పది. పోతన సూపర్ హిట్.. వేమన ఏవరేజ్‌గా ఆడింది. ఆయన విమర్శనాశక్తి, ఖచ్చితమైన ఆలోచనలు నాకు బాగా నచ్చాయి' అన్నారు కె.వి. గారు. వెంట్రావుగారు పక్కనే శాంతంగా భోజనం

చేస్తున్న మధుసూధన రావు గారిని చూయించి 'ఈయనే...!' అంటూ పరిచయం చేశారు. అది వారి తొలి పరిచయం.

సినిమా ముచ్చట్లు సాగాయి. తను ప్రస్తుతం 'పెద్ద మనుష్యులు' అనే చిత్రం చేస్తున్న విషయం, ఒకసారి ఒకే చిత్రాన్ని చేసే తన పద్ధతీ విశదీకరించి, నిరీక్షణ చేయగలరా? అని అడిగారు కే.వి గారు.

ఆయనంతటి వారు తమ సంస్థ తొలి చిత్రానికి దర్శకత్వం వహిస్తే, 'ఇమేజ్' ఎంతో పెరుగుతుందన్నది జగమెరిగిన సత్యం. 'పైగా ఆ సమయంలో పకడ్బందీగా స్క్రిప్ట్స్ అదీ చూసుకొని సిద్ధంగా ఉండొచ్చు' అని ఆలోచించారు మన వాళ్ళు. ఇరువర్గాలూ కోరుకున్నది ఒకటే! సినిమా 'హిట్' కావాలి! అంతే!

మధ్యలో మద్రాసులోని పాండి బజారు గగ్గోలు రేపింది.

– " కేవి రెడ్డి అంతటాయన గీ ముక్కూ మొకం, నోరు, వూరు లేనోళ్లకు సినిమాలు చేసిపెట్టుడేందీ? కొత్తోళ్ళతో ఏం పనీ దోస్తీ? దిమాగ్ ఖరాబైంది వీళ్ళకు! అయినా సోషల్ సెన్మా ఏందీ? జానపదం లేకుంటే పౌరాణికం తీసినా కొన్ని కాసులు మిగుల్తయి గదా! పద్దరు.. మూతి మీద పద్దరు.. మనం నవ్వుకునుడే ఇగ...!" అని గోలగోలగా నవ్వుకున్నారు పనీపాటాలేనివాళ్ళు, పని కట్టుకొని.

- కె.వి. రెడ్డి నిక్కచ్చి మనిషి. ముక్కుసూటి సలహాలిచ్చే మనిషి. నిర్మొహమాటంగా మొట్ట మొదటి సలహా ఇచ్చారు.

– "షూటింగ్‌కు ఇంకా ఎంతో టైముంది. దుబారా ఎందుకూ ? ఒక డ్రైవర్, ఒక అకౌంటెంట్, ఒక బాయ్ చాలు ప్రస్తుతానికి అనవసర ఆర్భాటాలు వద్దు"

- ఫాల్స్ ప్రెస్టీజ్ లేని అరుదైన, ఆత్మీయమైన సలహాలు అవి. అందరికీ నచ్చువు. చర్చలు సాగాయి. సుదీర్ఘంగా సాగాయి. అస్పష్టమైన సందేహాలకు అతీతంగా, ఎంతో నిష్కల్మషంగానూ, ఆత్మీయంగానూ సాగాయి.

ఒక కథ చర్చకు వచ్చింది. అన్నా చెల్లెలి సెంటిమెంట్స్, హీరో చెల్లెలి కోసం సర్వస్వం అర్పించే తత్వం. నాగేశ్వర్రావ్ అది వరకు జానపదాలూ, పౌరాణికాలూ ఎన్నో చేసి ఉన్నారు. వినోదా వారి దేవదాసులో త్యాగం చేసే భగ్న ప్రేమికుడి పాత్రలోనూ అద్వితీయంగా నటించి కాదు.. జీవించి, చరిత్ర సృష్టించారు. కొత్త సెంటిమెంట్‌తో సరికొత్తగా తీయాలి.

ఏదో పని మీద మౌంట్ రోడ్ వెళ్ళిన మధుసూధన రావుగారికి 'లవింగ్ బ్రదర్స్' అనే పుస్తకం దొరికింది. అన్నదమ్ముల ఆత్మీయత కథా వస్తువు. అన్న దొంగతనాలు చేసి తమ్ముడిని చదివిస్తాడు. తమ్ముడు ఉన్నత స్థానానికి వెళ్ళేసరికి పోలీసులు అన్నను అరెస్ట్ చేస్తారు.

న్యూ థియేటర్స్ వారి 'సౌగంధ్' కూడా దాదాపు ఇదే విధంగా సాగింది. అది ఆ రోజుల్లో సూపర్ డూపర్ హిట్!

'తమ్ముడికి బదులు చెల్లెల్ని పాత్రలోకి దించితే' అనే ఆలోచన ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. మళ్ళీ చర్చలు ప్రారంభం అయ్యాయి.

'బ్రహ్మాండమైన ఐడియా' అన్నారు అందరూ!

స్క్రిప్ట్ తయారైంది. సముద్రాల రాఘవాచార్యులు పాటలు రచించే బాధ్యతను తీసుకున్నారు. సంగీతం పెండ్యాల నాగేశ్వరరావుగారిది. షూటింగ్ కన్నా ముందే నెల రోజుల గడువులో మొత్తం తొమ్మిది పాటలు రూపుదిద్దుకున్నాయి.

అన్నపూర్ణ సంస్థ ప్రతిభకు పట్టాభిషేకం చేసే అభ్యుదయ, ప్రగతిశీల భావాలున్న సంస్థ.

క్రమశిక్షణ, నియమ పాలన, సమయపాలన కచ్చితంగా పాటించే సూత్రాలు. సృజన, ప్రయోగశీలత, కళాత్మక దృష్టి, స్పష్టమైన దృక్పథం ఉన్న చోట కళాకారులూ చరిత్ర సృష్టించ గలుగుతారు. వాళ్ళు చిన్నవాళ్ళు కారు. నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, జమున, రేలంగి, సూర్యకాంతం... ఎవరికి వారే సాటి. ప్రేక్షకుల గుండెల్లో స్థిరనివాసం చేసుకున్న వారే! ప్రేక్షకులు వాళ్లను దేవతలుగా పూజించిన వాళ్ళే కదా మరి!!

విలన్‌గా ఆర్. నాగేశ్వరరావు తొలిచిత్రం!

ఏ షాట్ ఎంత లెంత్? కాలంలో సెకండ్లూ! కెమెరాలో ఫ్రేములూ కచ్చితమైన లెక్కలు! గాడి తప్పని సూత్రాలు!

షూటింగ్ ప్రారంభమైంది.

అన్నీ టంచన్‌గా గడియారం ముళ్ళతో పోటీపడ్తూ సాగిపోయేవి.

ఆరున్నరకు కె.వి. రెడ్డిగారి ఇంటి ముందు ఆగే కారు... అందులో మధుసూధన రావు.. డి.వి. నరసరాజు గారు... ఐదు సెకండ్లలో దర్శకుల వారు ఎక్కేసేవారు.. ఆరు ముప్పావుకు వాహిని స్టూడియో...చేరేవారు. ఏడు గంటలకు లైట్స్ ఆన్... సైలెన్స్.... యాక్షన్...!

చూస్తూ చూస్తూ... షూటింగ్ సమాప్తం అయిపోయింది.

70 కాల్‌షీట్స్‌లో ఐదు అవుట్‌డోర్‌వి.

చిత్రం మొత్తం నిడివి 17,250 అడుగులు. 62 రోల్స్ నెగిటివ్‌లు... అన్నీ సూత్రబద్ధమైన లెక్కలే!

సాధారణంగా మన సినిమాల్లో హీరో ఎంత మంది విలన్లను 'సర్ఫ్'లో తడిపి మరీ ఉతికినా ఒంటిమీద ఎక్కడా చిన్న గీర ఉండదు.

తల క్రాపూ చెదరదు.

కొత్తదనం కోసం 'భగీరథమ్మాళ్ వీధి'లోని ఆఫీసు కాంపౌండ్‌లో లారీల కొద్ది ఇసుక గుట్టలుగా పోసి చుట్టూ తడికలు కట్టి, ఇద్దరు నాగేశ్వరరావులను 'తన్నుకోండి' అని లోపలికి తోశారు పెద్దోళ్లు.

రెండొందల యాభై అడుగుల నిడివి దాకా కొట్టుకున్నారిద్దరూ. అదీ ఎంతో నేచురల్‌గా.

ఫైనల్ ఎడిటింగ్ అయ్యాక ముఖ్యమైన వాళ్లందరూ కలిసి చూశారు.

డిస్ట్రిబ్యూటర్స్ మౌనంగా ఉండి పోయారు.

చిత్ర పరిశ్రమ ఒళ్లంతా కళ్లు చేసుకొని చెవులు రిక్కిరించింది. అన్నపూర్ణ వారి తొలిచిత్రం, తొలి ప్రివ్యూ ట్రిప్లికేన్‌లోని ప్యారగాన్ థియేటర్‌లో ఏర్పాటు చేశారు. మద్రాసులో సినీ పెద్దోళ్ళు, పాండి బజార్ పండితోత్తములు కళ్ళు తెరచి, చెవులు రిక్కించి చూసి, పెదవి విరిచారు.

-"హుం! మేం చెప్పలే? కె.వి. రెడ్డి నిలువునా ముంచేస్తడు. గీ కొత్తోళ్లనూ అనీ! ప్చ్! పాపం... ! మేం నెత్తీ నోరూ కొట్టుకొని చెప్పినం.. కత్తి యుద్ధాల జానపదం, లేకుంటే పెద్ద పెద్ద కిరీటాల పౌరాణికం తీయుర్రి.. కాసులు మిగుల్తయి అన్నం.... వినకపోతిరి.. నిండా మునిగిన్రు...ప్చ్....ప్చ్' అన్నారు సానుభూతిగా

'ప్రివ్యూ' వేయాల్సింది కాదని కొందరనుకున్నారు.

1955 అక్టోబర్ 2 నాడు గాంధీ జయంతి నాడు 'పిక్చర్' రిలీజైంది. ఇంతకూ సినిమా పేరు చెప్పనే లేదు కదా!

గాంధీ జయంతి నాడు రిలీజైన ఆ ఎవర్‌గ్రీన్ మ్యూజికల్ సూపర్‌డూపర్ హిట్ 'దొంగరాముడు'.

చిత్రం ఘనవిజయం సాధించింది. పాండీ బజార్ పండితులు గల్లీలోంచి జారుకొని ఏడుపుమోహం పెట్టారు. మేము.. కొంతమంది మాలాంటి అదృష్ట జాతకం ఉన్న సినిమా పిచ్చోళ్ళం "చిగురాకులలో చిలకమ్మా" అని గట్టిగా పాడుకున్నాం. ఆ 'చిలకమ్మ'తో కలిసి నేటికీ ఇంకా పాడుకుంటున్నాం! ❋

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622

పంపకాలు ఎలా చేసుకోవాలి?

మేము నలుగురం అన్నదమ్ములం. నేను రెండవ వాడిని. మాకు మా నాన్న, అమ్మ కష్టపడి 1972లో మామిళ్ళ గూడెం ఏరియా, ఖమ్మంలో ఒక ఇల్లు కొన్నారు. ఇప్పుడు ఆ ఇల్లు మా అమ్మగారి పేరుమీదనే ఉంది. అయితే మా నాన్నగారు 1989లో చనిపోయారు. వేరే కారణాల వలన మూడవ అతనికి అతని వాటాకింద ఇల్లు విలువ లెక్క కట్టి మిగతా ముగ్గురం 1991లో డబ్బులు చెల్లించాం. కాగితాలు రాసుకోలేదు. ఇప్పటి వరకు మాకు అభిప్రాయబేధాలు లేవు కనుక ఎప్పుడు, ఎక్కడ సంతకం పెట్టటానికైనా వాడు రెడీగా వున్నాడు.ఆ ఇల్లు 300 చదరపు గజాలలో తూర్పు ముఖం కలిగి వున్నది. అయితే మౌఖికంగా మా అమ్మగార్కి డిపాజిట్స్, క్యాష్ కేటాయించి ఆ ఇల్లు మా నలుగురికి అనుకున్నాం. అందులో భాగంగా మూడవ అతను బయటకు వెళ్ళిపోయాడు కాబట్టి ఇప్పుడు ఆ ఇల్లు మా ముగ్గురికీ (1,2,4) చెందివున్నది. ఇంత వరకు బాగానే వున్నది. ఆ ఇంటిని పడగొట్టి ముగ్గురం పంచుకొని ఇళ్ళు కట్టుకోవాలనుకున్నాం. ఐదు సంవత్సరాల క్రితం పాత ఇల్లును పడగొట్టాం. వెడల్పు 28 అడుగులు, పొడుగు - 100 వుంటుంది. ఉత్తరం ముఖం చేస్తే నాలుగు అడుగులు గల్లీ తీసి ఇళ్ళు నిర్మించుకోవాలని అనుకుంటున్నాం. అయితే రోడ్ సైడ్ చిన్న వాడు వస్తాడు కాబట్టి నేను నెం. 2 మధ్యలో, నా వెనుక నెం. 1 వస్తాడు. అయితే రోడ్ సైడ్ బాగా వుంటుంది. మేము వెనక కనుక తేడా వస్తుంది. కాబట్టి చిన్నవాడికి 30 ఫీట్లు, ఇద్దరికి 35 ఫీట్ల చొప్పున పంచుకుందాం అంటే 'కుదరదు. అన్నీ సమాన భాగాలే చెయ్యాలి' అంటున్నారు. అయితే నీ వాటా అమ్మమంటే అమ్మడంట, మా వాటా కొనమంటే కొననంటాడు. మా అమ్మగార్కి 85 సంవత్సరాలు. మా అమ్మగార్కి జరగకూడనిది ఏదైనా జరిగితే ఆ ఇల్లు మా అమ్మగారి పేరు మీద వుంది. మాకు ఒక చెల్లెలు. ఆవిడ వివాహం 1977లో జరిగింది. ఆ ఇంటి జాగా హక్కులు, ఎవరికి చెందుతాయి? మా చెల్లెలు క్లయిమ్ చేసుకోవటానికి హక్కు వున్నదా. మా సోదరి చాలా మంచిది. అలా చేయదని ఆశిస్తున్నాం. చివరగా దీన్ని ఎలా పంచుకోవాలి? తెలియక తికమక పడుతున్నాం. నాలుగో అతనికి ఒకటవ అతనికి ఆదాయం వున్నది. నేను రెండో వాడిని. ఒక షాపులో గుమస్తాగా వున్నాను. అయితే మా అమ్మగారు నేను చెప్పినట్లు మొదటి వ్యక్తికి 35 అడుగులు, రెండవ వ్యక్తికి 35 అడుగులు గిఫ్ట్ డీడ్ రాయడానికి సిద్ధంగా వున్నది. మా అమ్మ తన ఇష్టం వచ్చిన వాళ్ళకు పంచి ఇవ్వొచ్చా. ఇందుకు నాలుగో అతను, మొదటి అతని ఏమైనా అభ్యంతరం పెడతారా? దయచేసి సలహా ఇవ్వగలరు.

రేపాక రామారావు,ఖమ్మం.

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు న్యాయ సంబంధమైన ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజే యండి. న్యాయవాది శ్రీ జి.ఎల్.నరసింహా రావు తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

ఆ ఇల్లు మీ అమ్మగారి పేరు మీద ఉన్నది కావున తను తనకు తోచిన విధంగా బహుమానంగా గాని, వీలునామా ద్వారా గాని నిర్ణయించుకోవచ్చు. మీ సహోదరి వాటా కోరడం లేదు. కాని మీ అమ్మగారు ఆ ఆలోచనతో తనకేమైనా ఉంటే సహోదరికి కూడా రాసి ఇచ్చే హక్కు వుంటుంది. మీ సహోదరుడు ఐదు గజాలు ఎక్కువగా ఒప్పుకోవట్లేదు అంటే అతడిని ఇటువైపు మీ పెద్దన్నగారి వైపు వచ్చే అవకాశం ఉందేమో అడగండి. అలా కాదంటే మీ అమ్మగారితో రాయించుకోవడం ఉత్తమం.

జి. ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది,
9848994240

విడాకులు ఇచ్చినా ...అతనితోనే బతకాలనుంది

నా భర్తతో నాకు మా ముస్లిం ఆచారం ప్రకారం 1998లో వివాహం అయ్యింది. రెండు సంవత్సరాలు కలిసి వున్నాం. అతను నాతో దూరంగా ఉంటున్నాడు. మధ్యలో ఐదు సంవత్సరాలు గల్ఫ్ వెళ్ళి వచ్చాడు. నాకు ఎలాంటి డబ్బు కూడా పంపించేవాడు కాదు. మాకు ఎన్ని మనస్పర్థలు ఉన్నా కలిసి ఉండాలనేది నాకోరిక. కాని ఆయన మా ఖాజీని, మత పెద్దలను మధ్యపెట్టి నాకు 'ఇద్దత్' భరణం కింద 10 వేలు ఇచ్చి ముస్లిం అచారం ప్రకారం విడాకులు ఇచ్చాడు. దానికి నాకు కూడా సమ్మతమే అని రాయించాడు. కాని నాకు సమ్మతం లేదు. అతనితోటే కలిసి ఉండాలంటే ఏమి చేయాలి. నా విడాకులు రద్దుకావాలి. న్యాయం తెలియజేయగరలు?

ఓ సోదరి, నెల్లూరు.

ఒకసారి (ఖాజీ) మత పెద్ద ముందు మీకు విడాకులు ఇష్టమే అని చెప్పిన మీదట విడాకుల పత్రాలు వచ్చాక ఆ వివాహం రద్దు అయినట్లుగానే పరిగణించబడుతుంది. మీరు ఇష్టం ఉన్నా, లేకపోయినా, మత పెద్దల ముందు ఒప్పుకున్నారు. కావున ఆ వివాహం రద్దయినట్లుగా విడాకుల పత్రం రుజువుచేస్తుంది. మళ్లీ మీరు ఆ భర్తనే తిరిగి పొందే అవకాశం లేదు. కాని భరణం కోసం మీరు చట్ట ప్రకారం దావా వేసి పొందవచ్చు.

కరివేపాకు కారం

కావలసిన పదార్థాలు

కరివేపాకు రెబ్బలు- 2 గుప్పెళ్లు, ధనియాలు- 1 గుప్పెడు
చింతపండు- చిన్న నిమ్మకాయంత, జీలకర్ర- 2 టీస్పూన్లు
ఎండు మిర్చి- 1 గుప్పెట నిండా పట్టినన్ని,
వెల్లుల్లిపాయలు- 10 గర్భాలు, నూనె- 2 టీ స్పూన్లు
ఉప్పు - సరిపడా

తయారు చేసే విధానం

ముందు కరివేపాకు రెబ్బలు విడదీసి శుభ్రంగా కడిగి తడి తుడిచి పక్కన పెట్టుకోవాలి. బాండీలో ధనియాలు, జీలకర్ర వేసి దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. అప్పుడు నూనె వేసి మిరపకాయలు వేయించి తీసుకోవాలి. అలాగే కరివేపాకు కూడా వేయించి పెట్టుకోవాలి. వెల్లుల్లిపాయ, చింతపండు, సరిపడా ఉప్పు, వేయించి పెట్టుకున్నవన్నీ కూడా వేసి మెత్తగా దంచి సీసాలో పోసి పెట్టుకోవాలి. వేడివేడి అన్నంలో కొద్దిగా నెయ్యి జోడించి తింటే....ఎంతో బావుంటుంది.



బీట్‌రూట్ ఐస్‌క్రీమ్

కావలసిన పదార్థాలు

బీట్‌రూట్ - 250 గ్రాములు, పంచదార- 150 గ్రాముల నుండి 200 గ్రాములు, పాలు- 1 కప్పు (చిన్నది), కొబ్బరి తురుము- 100 గ్రాములు, యాలుకలు- 10, ఎసెన్స్- రెండు లేక 3 చుక్కలు

తయారు చేసే విధానం

ముందుగా బీట్‌రూట్ గడ్డలను శుభ్రంగా కడిగి పైచెక్కును తీయాలి. తర్వాత చిన్న చిన్న ముక్కలుగా చేసుకొని మిక్సీలో వేయాలి. దానితో పాటు పంచదార కూడా వేయాలి. అప్పుడు అది ఎర్రగా గుజ్జు మాదిరి అవుతుంది. అందులో పాలు, యాలుకల పొడి (ఇష్టమైన వారు ఎసెన్స్ కూడా) వేసి బాగా కలపాలి. తరువాత ఆ మిశ్రమాన్ని ఐస్‌క్రీమ్ సెట్స్‌లో నింపాలి. డీప్ ఫ్రిజర్‌ని క్విక్ ఫ్రీజ్‌లోకి మార్చాలి. ఇప్పుడు ఐస్‌క్రీమ్ సెట్స్‌ని డీప్ ఫ్రిజర్‌లో ఉంచాలి. *3, 4 గంటలలో* ఐస్‌క్రీమ్ తయారౌతుంది. మనం తినాలనుకున్నప్పుడు ముందుగా ఒక గిన్నెలో నీళ్లు పోసి... రెండు లేక మూడు నిమిషాలపాటు ఐస్‌క్రీమ్ సెట్ సగం వరకు నీటిలో వుండేట్లు చూడాలి. ఐస్‌క్రీమ్ సెట్‌లో నుండి బయటకి తీసేటప్పుడు కొద్దిగా జాగ్రత్తగా వుండాలి. మనకు బయట దొరికే ఐస్‌క్రీమ్‌లాగా వస్తుంది. ఎండాకాలంలో ఇది చాలా బాగుంటుంది. మంచి పోషకాలు కలిగిన బీట్‌రూట్‌ను ఇష్టంగా తినని పిల్లలు కూడా నోరు ఎర్రగా అవుతుంది గనక బీట్‌రూట్ ఐస్‌క్రీమ్‌ను ఇష్టపడతారు. కలర్‌ఫుల్‌గా చూడటానికి కూడా బాగుంటుంది.

పి. రమాదేవి, హైదరాబాద్.

పచ్చి పులుసు

కావలసిన పదార్థాలు

చింతపండు కొద్దిగా, ఒక పెద్ద ఉల్లిపాయ, ఒక కరివేపాకు రెమ్మ
బెల్లం- నిమ్మకాయంత, రెండు పచ్చిమిరపకాయలు, ఉప్పు సరిపడా

తయారు చేసే విధానం

చింతపండు కడిగి పులుసు అంత చిక్కగా కాకుండా పలుచగా కాకుండా పిసికి ఓ గిన్నెలో పోసుకోవాలి. పచ్చిమిరపకాయలు పొయ్యిలో కాల్చి, దీనిలో బాగా చితిపి వేయాలి. ఉల్లిపాయ చిన్న ముక్కలు వేయాలి. ఇష్టమైతే బెల్లం (పంచదార) కూడా మెత్తగా చితిపి వేసుకోవచ్చు. చివరిగా ఉప్పు ఉప్పు వేసి బెల్లం కరిగేలా స్పూన్‌తో తిప్పాలి. అంతే పచ్చి పులుసు రెడీ.

మినప్పప్పు వడియాలు

కావలసిన పదార్థాలు

మినప్పప్పు- 1 కిలో, పచ్చిమిర్చి - 50 గ్రాములు లేక (పచ్చికారం)
జీలకర్ర - కాస్త, ఉప్పు- సరిపడా,
వెల్లుల్లి- 1 పాయ

తయారు చేసే విధానం

రాత్రిపూట మినప్పప్పు శుభ్రం చేసి నానబెట్టాలి. పొద్దున పొట్టంతా తీసి శుభ్రంగా కడిగి మెత్తగా, కొంచెం గట్టిగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడే వెల్లుల్లిపాయ, జీలకర్ర వేసి రుబ్బుకోవాలి. చాపగాని, మంచం గాని వేసి, పల్చటి తడిగుడ్డగాని పాలిథిన్ పేపరుగాని వేసి దానిమీద చిన్న గోలికాయంత వుండలుగా ఈ పిండిని వేయాలి. ఓపిక ఉంటే చిన్న చింతగింజంత వుండలుగా కూడా వేసుకోవచ్చు.

ఇవి సాయంత్రానికి ఎండి గుడ్డ నుండి ఊడి వస్తాయి. ఇంకో రెండు రోజులు బాగా ఎండ బెట్టి డబ్బాలో పోసుకోవాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు బాండీలో నూనె పోసి కొంచెం కొంచెం వేయించుకోవాలి.

నేటికీ పఠనీయాలు



రాచకొండ విశ్వనాథ శాస్త్రి పేరు తెలియని సాహితీప్రియులు బహుశా మన రాష్ట్రంలోనే ఉండకపోవచ్చు. అల్పజీవి (1961) - గోవులొస్తున్నాయి జాగ్రత్త(1973) - సొమ్ములు పోనాయండి(1981) - బంగారం (1982), ఇల్లు (1993) కథలు, నవలలపై ఎంతో తార్కికంగా, ఓపిగ్గా, విశ్లేషణ జరిపి- నూట పదహారు పేజీల్లో - రావి శైలిని మరోసారి జ్ఞాపకం చేశారు జయంతి పాపారావు గారు.

అది ఏదో ఆషామాషి ఉత్తుత్తి జ్ఞాపకం చేయడం కాదు. పాతవాళ్ళు, ఆ తరం వాళ్ళు కాసేపు కళ్ళు మూసి ఆలోచింపక తప్పదు. ఈ తరం నిద్రలేచి, కళ్ళు తెరచి... 'ఛలోంc ఛలోంc పదండి.... ఒరిజినల్ నవలలు తీసుకొని చదివేద్దాం' అనేలా చేశారు.

'అల్పజీవి' తొలిసారి 1953లో భారతిలో అచ్చైంది. ఇప్పుడు 'భారతి' లేదు. ఆ తరం వాళ్ళు చాలా మంది ఉండొచ్చు. ఆ రసికులకు 'భారతి' మాసపత్రిక - అలనాటి 'అల్పజీవి' ఒక తాజా హవా కా ఝోంకా' లా మరోసారి రసాస్వాదన కలిగించింది.

జేమ్స్ జాయిస్, శ్రీశ్రీల ప్రభావం కన్పిస్తుంది ఆ రచనల్లో... 'నాకు తెలిసిందీ, నేను చూసిందే రాశాను. పిరికితనం అంటే నాకు పరమ చిరాకు. అసహ్యం. పిరికి వాళ్ళు మంచోళ్ళు కాలేరు. మంచికి నిలబడలేరు. అయిదువేల మంది బ్రిటీష్ వారి పోలీసులు తుపాకి పట్టుకొని 'ఏభై కోట్ల భారతీయుల్ని గడగడ లాడించారంటే అది మధ్య తరగతిలోని పిరికితనం మాత్రమే అనేవారు వారు. సరే! ఆ బ్రిటిష్ వాళ్ళే 'నంగా ఫకీర్' అని పేరు పెట్టిన 'గాంధీ గారు' ఏం చేశారన్నది ఇప్పుడు వర్ణించి చెప్పే అవసరం లేదుగా!

ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్‌ల మనో విశ్లేషణా సిద్ధాంతాలు, వ్యక్తివాద సిద్ధాంతాలూ, 'పిరికితనం' - 'ఆత్మ న్యూనతా భావం' వంటి వ్యక్తి వాద అంశాల ప్రస్తుతీకరణ 'అల్పజీవి'!

చైతన్యవంతమైన సమాజం కోసం - భయం పిరికితనం, ఆత్మన్యూనతా భావం నుండి విముక్తి పొందాలన్న సందేశంఉన్న నవలను 'ఒరిజినల్'గా మళ్ళీ చదివేలా ఆలోచింప చేస్తుంది. జయంతి పాపారావు గారి విశ్లేషణ.

1934లో శ్రీశ్రీ 'ఋక్కులు' అనే కవితను రచించారు. కాదేది కవితకు అనర్హం అని బల్లగుద్ది మరీ చెప్పారు. మార్క్సిజం తాత్విక ప్రభావంతో విప్లవం సృష్టించ గలిగే సాహిత్యానికి అలా పద్దాయి పునాదులు. 'ఋక్కుల'ను రావిశాస్త్రి గారు కథలుగా మలిచేశారు. 1962-68 కాలం నాటి 'యువ' పత్రికలో వచ్చాయవి. 'గుర్రపు కళ్ళెం' ఆంధ్రజ్యోతి వార పత్రికలో 1973లో వచ్చి నవలగా విస్తరించింది. అదే 'గోవులొస్తున్నాయి జాగ్రత్త'!

ప్రపంచంలో అశాంతి, అలజడి, యుద్ధం, మానవ నిర్మూలనం, విధ్వంసం, దుఃఖం, ధనిక వర్గాల బ్రతుకుబాట - బడుగు వర్గాల పోరుబాటల కథాకథనం నిండిన రచనల లోతైన జీవన తాత్వికతను తట్టి లేపుతాయి. 'సొమ్ములు పోనాయండి' 1980 స్వాతి- అనుబంధ నవల. సొమ్ములు అంటే పశువులు అని వాడుక అర్థం ఉంది. రైతులు 'సొమ్ములు'గా వాడతారు. భూమి ప్రకృతి సంపద. ప్రజల సొత్తు. బ్రతుకు తెరువు. కాని, అలా ప్రత్యక్షంగా జరగలేదు. కొందరి చేతిలో చిరాస్తిగా మారింది. దోపిడీ వ్యవస్థకు పునాది అది. చర్చలూ.... చర్చావేదికలు ఆ 'వాదనల్లో' మారుమోగిపోయాయి. పెట్టుబడి దారీ శక్తులూ... రాజకీయ రాజ్యశక్తులూ... ఉన్నత ఉద్యోగ వర్గం పరిస్థితులూ నేటికి 'సేమ్-టు - సేమ్'.

'మూడు కథల బంగారం'- 1982లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో ధారావాహికం గానూ, 'ఇల్లు' 1992-93లో స్వాతి సచిత్రవార ప్రతికలో ధారావాహికంగానూ వచ్చింది. 'ఇల్లు' పుస్తక రూపంలో చూడకుండానే రావిశాస్త్రి గారు ఈలోకాన్ని విడిచి పెట్టి వెళ్ళిపోయారు (10-11-1993).

గురజాడ తన సాహిత్యంలో మనిషిని ఆవిష్కరించాడు. ఆధునిక సాహిత్యానికి మార్గం సుగమం చేశారు. మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం - అంటూ శ్రీశ్రీ సాహిత్య శిఖరాల చెంత చేరారు. పరపీడన తత్వం అంచెలంచెలుగా ఎదుగుతున్న ప్రస్తుత వ్యవస్థలోనూ తమ హక్కుల పోరాటం సాగించకుండా ఉండలేని సామాజిక పరిస్థితి ఉంది నేడు కూడా.

అందుకే - మహోన్నతమైన తాత్విక సందేశంతో కూడిన 'రావిశాస్త్రిగారి రచనలు' నేటికీ పఠనీయాలు. వాటిని అంతే హృద్యంగా, అందంగా, పొందిగ్గా విశ్లేషించి రసికులకు అందించిన 'జయంతి పాపారావు' గారు అభినందనీయులు.

రాచకొండ విశ్వనాథశాస్త్రి
తాత్త్విక ప్రపంచం (రావిశాస్త్రి నవలలపై విశ్లేషణ)
జయంతి పాపారావు, పేజీలు: 116,
వెల: రూ. 80/- ప్రతులకు: నవోదయ,
విశాలాంధ్ర బుక్ హౌస్.

- డా॥ జె.పి. వైద్య



సామ్రాజ్యవాదం

నిన్న-నేడు

ఎస్.ఎం. సుందరం

వెల:6/-,

పేజీలు:32,

ప్రతులకు:

ప్రజాశక్తి బుక్‌హౌస్,

చిక్కడపల్లి,

హైదరాబాద్.

ఎస్.పి. బాలసుబ్రమణ్యం పాడిన

మధుర గీతాలు

సంకలనం: చక్రవర్తి

వెల:20/-,

పేజీలు:80

ప్రతులకు:

శ్రీ బాలాజీ పబ్లికేషన్స్

33-3-31,

రామానాయుడువీధి,

సీతారామపురం,

విజయవాడ.



బొడ్డు పేగు

(కవితా సంకలనం)

కోసూరి రవికుమార్

వెల:40/-,

పేజీలు: 88,

ప్రతులకు:

కోసూరి రవికుమార్

లైబ్రరీ దగ్గర,

దాచేపల్లి,

గుంటూరు.



పి. శ్రీనివాస్ గౌడ్

వెలుతురు వలయాలు

వెల:40/-, పేజీలు:104

ప్రతులకు:
పి. శ్రీనివాస్ గౌడ్, రైస్‌మిల్ ఎదురు, స్వర్ణగేటు వద్ద, చీరాల, ప్రకాశం జిల్లా.

బెలూన్ గౌన్లు

అగ్గిపుల్ల .. కుక్కపిల్ల .. సబ్బుబిళ్ల .. కాదేదీ కవిత్వానికనర్హం అన్నాడో మహాకవి. దాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారో ఏమో! ఈ మధ్య డ్రెస్ డిజైనర్లు కాగితాలు, కండోమ్‌లు, బెలూన్లతో సైతం బట్టలు తయారుచేస్తున్నారు. తమ సృజనాత్మకతను ప్రదర్శించుకుంటున్నారు. ఇదిగో ఇక్కడ ర్యాంప్‌మీద వయ్యారాలు వలకబోస్తున్న సొగసరి భామలు తొడుక్కున్నది రంగురంగుల బూరలతో రూపొందించిన గౌనులే. బూరలతో చేసినవి కాబట్టి అవి వేసుకున్నా వేసుకున్నట్టుండదు! గాలిలో తేలిపోతున్నట్టుంటుంది!! కాకపోతే...ఇక్కడే ఒక చిక్కు వుంది. ఈ గౌన్లు వేసుకున్న వారు మాత్రం నిలువు జీతం పుచ్చుకోవాల్సిందే. ఎందుకంటే... కూర్చుంటే బూరలు 'టప్' మంటాయి కాబట్టి.

గోళ్ళు

చూటీ

"**నాన్నా!** ఇంకా ఒక్కటే. ఒక్కటంటే ఒక్క చెయ్యే మిగిలింది. రా నాన్నా. నీ వెంట నేను పరిగెత్తలేకపోతున్నాను.... రావా! మా చిన్ని కదూ. కన్న కదూ..."

"ఊహూ...నాకు ఇష్టం లేదు. నేను రాను..."

"చూడు కన్నా. వారం రోజులైందికదా. ఇప్పటికి గోళ్లు బాగా పెరిగిపోయి వుంటాయి. రా నాన్నా."

"పోమ్మా. నాకు ఇష్టం లేదన్నాగా. వినిపించుకోవే. మళ్లీ అదే చెప్తావే. నేను నా గోళ్లు పే...ద్దగా పెంచుకుంటానంతే. అలాగే నాకిష్టం..."

"ఇదిగో చిన్నూ...అప్పడెప్పడో ఆదివారం నాడు గోళ్లు తీశాను. ఇవాళ తీసి తీరాల్సిందే. లేకపోతే గోళ్లల్లో మట్టి చేరుతుంది. మట్టితో పాటు క్రిములు చేరతాయి. నువ్వు అన్నం తినేటప్పడు అవి మెల్లగా అన్నంతోపాటు నీ బుజ్జి బొజ్జలోకి వెళ్లిపోతాయి. వెళ్లాక అవి ఖాళీగా వుంటాయా! పిల్లల్ని పెడతాయి. నీకు రోగాలు రప్పిస్తాయి. అప్పడు నీకు ఇష్టమైనవి తినడానికి వుండదు. ఇంకా... నువ్వు ఆడుకోడానికి వుండదు. ఆనక నీ ఇష్టం..."

"పోమ్మా! ఇదిగో ప్రతి చిన్నదానికి ఇలా భయపెడతావెందుకు! ఏదో గోళ్లు పెంచుకుంటే స్టైల్‌గా వుంటుందని అలా అన్నాను. నువ్వేమో ఊరుకోవు. నా వల్ల కాదమ్మా నీతో"

"అవును నాక్కూడా వల్ల కాదు. ఇలాంటి అల్లరి పిల్లలను పెంచడం. అక్క చూడు బుద్ధిగా ఎంచక్కా ఆదివారం గోళ్లు తీసుకుంటుంది. తలంటు స్నానం చేయించుకుంటుంది. నువ్వూ వున్నావు ఎందుకూ... నన్ను ఏడిపించడానికి?"

"ఇదిగో అమ్మా ! నన్ను అక్కతో పోల్చకు. మరి నేను కరాటీ నేర్చుకుంటున్నాను. అది నేర్చుకోదే..'

"ఇదిగో కన్నా నువ్వు వితండవాదం చెయ్యకు. తనకు టైమ్ కుదరక వెళ్లడం లేదు. ముందు నువ్వు వస్తావా లేదా?"

"ఊ...మరీ అలా కోపంగా చూడకమ్మా. వస్తున్నాలే...కానీ ఇదిగో ఇప్పడే చెప్తున్నా. ఈ చిన్న వేలి గోరు మాత్రం తియ్యకూడదు. నాకు అదంటే ఇష్టం. సరేనా"

"సరేలే! ...ఆ.. ఒకటి ...రెండు.. పది...కాళ్లు చూపించు వాటికి కూడా తీద్దాం... ఇప్పడు చూడు ఎంత నీట్‌గా వున్నాయో. వెరీ గుడ్ బాయ్. ఇప్పడు ఏం చేస్తావంటే..శుభ్రంగా మగ్‌తో నీళ్లు తీసుకొని సబ్బుతో కాళ్లూచేతులూ కడుక్కొని రా..."

"ఆ...ఉన్నాయిలే పెద్ద. బొమ్మ గుండులాగా...ఈసారి నెలరోజుల వరకు ఇంక గోళ్లు తీస్తాను అని నా వెంట పడ్డావంటే ఊరుకోను. ఇప్పడే చెప్తున్నా"

***

"ఏం నాన్నా అలా వున్నావ్? అవునూ కరాటీ ఎగ్జామ్ వుందికదా. ఎలా చేశావ్?"

"ఊ..."

"ఏం జరిగింది కన్నా ? దెబ్బలేమైనా తగిలాయా? ఏది చూపించు"

"లేదమ్మా... అది కాదు..."

"మరేంటి? ఎందుకలా మూతి బిగించుకుని, మొహం నల్లగా పెట్టుకొని కూర్చున్నావ్ ఎవ్వరితో మాట్లాడకుండా..."

"మరీ...మరీ...నాకు పది మార్కులు తగ్గించారు...."

"ఏం ఎందుకంట...నువ్వు బాగా చెయ్యలేదా..."

"అందుకు కాదు..."

"మరి...ఇంకెందుకు"

"ఎగ్జామ్‌కి ఒక సార్ వచ్చారు. ఆయనేమో...పెద్ద అందరినీ గోళ్లు చూపించమన్నారు. నేనూ చూపించాను. అయితే నా చిన్నవేలి గోరు పెద్దగా వుందని..."

"పెద్దగా వుందని...."

"పది మార్కులు కట్ చేశారమ్మా... పైగా 'కరాటీ నేర్చుకోవడమే కాదు. మీ పళ్లు, గోళ్లు కూడా శుభ్రంగా వుండాలి' అంటూ క్లాస్ ఇచ్చారమ్మా...నాకు భలే కోపం వచ్చింది.... ఆ సార్‌ని చూస్తే. కానీ...నువ్వు చెప్పిన మాట విననందుకు నాకు ఇలా జరగాల్సిందేలే..."

"బాధపడకు కన్నా. సార్ చెప్పింది నీ మంచి కోసమే కదా. ఇప్పడు పది మార్కులు కట్‌చేస్తే చేశారుగానీ... ఇక నుంచి నువ్వు గోళ్లు పెంచుకోకు"

"అవునమ్మా... సార్ మార్కులు తగ్గించిన వెంటనే అదే అనుకున్నాను. ఇక నుంచి ప్రతి ఆదివారం అక్కలాగా నేనూ సొంతంగా గోళ్లు తీసుకుంటాను. మరి నేను మంచి పిల్లాడినేనా..."